


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
డిసెంబరు 4, 2023

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 10 వెల 4/-

# తెలంగాణ హస్తగతం





- 64 స్థానాలు కాంగ్రెస్ కైవసం
- కాంగ్రెస్ విజయం ఢంకా
- తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో విజేతలు వీరే..
- హస్తం విజయదుందుభి!
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో 10 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఘన విజయం
- గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ దూకుడు

తెలంగాణ అధికార పీఠం 'హస్త'గతమైంది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను నిజం చేస్తూ కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించింది. 64 స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోగా మిత్ర పక్షం సీపీఐ 1 స్థానంలో విజయం సాధించింది. ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించిన కసరత్తు కూడా మొదలైంది. తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి పదేళ్ల తర్వాత ప్రజలు పట్టం కట్టారు.

## సీఎంగా రేవంత్.. నేడు ప్రమాణ స్వీకారం?

- తెలంగాణ సీఎంగా నేడు రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం..?
- డిప్యూటీ సీఎంగా భట్టి విక్రమార్క ప్రమాణ స్వీకారం..?
- రాజ్‌భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయించనున్న గవర్నర్ తమిళసై
- హాజరుకానున్న రాహుల్ గాంధీ
- సీఎల్పీ నేతగా రేవంత్‌రెడ్డిని ఎన్నుకోనున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు
- ఈ నెల 9న కేబినెట్ విస్తరణకు ముహూర్తం?

## డీజీపీ అంజనీకుమార్ సస్పెండ్.. కొత్త డీజీపీగా రవిగుప్తా?



- ఫలితాల తర్వాత పెను సంచలనం!
- డీజీపీ అంజనీకుమార్‌ను సస్పెండ్ చేసిన రాష్ట్ర ఎన్నికల కమిషన్
- ఎన్నికల ఫలితాలు పూర్తికాకముందే.. రేవంత్‌రెడ్డిని కలవడంతో ఈసీ చర్యలు
- ఉదయం మర్యాదపూర్వకంగా రేవంత్ ఇంటికివెళ్లిన డీజీపీ
- ఎన్నికల కోడ్ ఉల్లంఘన కింద సస్పెన్షన్ వేటు
- హాట్ టాపిక్‌గా మారిన రేవంత్‌తో కలయిక.. సస్పెన్షన్!

-3లో

## సీఎం పదవికి కేసీఆర్ రాజీనామా



- ఓఎస్డీ ద్వారా గవర్నర్‌కు రాజీనామా లేఖ
- సాధారణంగా పార్టీ ఓటమి పాలైన తర్వాత ముఖ్యమంత్రులు రాజ్‌భవన్‌కు వెళ్లి గవర్నర్‌కు నేరుగా రాజీనామా లేఖను సమర్పిస్తారు

-3లో

## ఇది కేవలం స్పీడ్ బ్రేకర్ మాత్రమే



- బాధ్యతగా ప్రతిపక్ష పాత్ర పోషిస్తాం
- కార్యకర్తలు నాయకులు అహర్నిశలు, ఎన్నో రకాలు ప్రయత్నాలు చేసి శ్రమించి గెలుపు కోసం చాలాచాలా కష్టపడ్డారు
- ప్రతిపక్ష పాత్రలో కూడా అలవోకగా ఇమిడిపోతాం
- ప్రజల పక్షాన ప్రజల గొంతుకై ప్రశ్నిస్తాం.
- మా పార్టీ తరపున కాంగ్రెస్ పార్టీకి శుభాకాంక్షలు..
- ఇది ఒక ఎదురు దెబ్బ మాత్రమే..
- 'ఫలితాలు ఆశ్చర్యకరంగా ఉన్నాయి
- ఇది వేవ్ అయితేనేమో రాష్ట్రమంతా ఒకేలా ఉండేది.
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్

ఈ రాష్ట్రంలో తమకు ప్రతిపక్ష పాత్ర పోషించాలని ప్రజలు తీర్పు ఇచ్చారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. సమర్ధవంతంగా, బాధ్యతగా ప్రతిపక్ష పాత్ర పోషిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. ఎన్నికల ఫలితాలపై తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. గత 100 రోజులుగా దాదాపు ఆగస్టు 21న కేసీఆర్ అభ్యర్థులను ప్రటించిన తర్వాత నేటి వరకు కార్యకర్తలు నాయకులు అహర్నిశలు, ఎన్నో రకాలు ప్రయత్నాలు చేసి శ్రమించి గెలుపు కోసం చాలాచాలా కష్టపడ్డారు. వారికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. 60 లక్షల మంది కార్యకర్తలు ఎంతో కష్టపడి శ్రమించినప్పటికీ ఆశించిన ఫలితం రాలేదు. గతం కంటే మంచి మెజార్టీ సాధిస్తామనే ఆశాభావంతో ఎన్నికలకు వెళ్లాం. కానీ అనుకున్న ఫలితం రాలేదు. కారణాలను సమీక్షించుకుంటాం. 119 అసెంబ్లీ స్థానాలకు గానూ 39 స్థానాలు ఇచ్చి ఒక ప్రతిపక్ష పాత్ర పోషించాలని ప్రజలు ఆదేశించారు. ఆ పాత్రను సమర్థవంతంగా, బాధ్యతగా నిర్వహిస్తాం. పదేండ్లుగా ప్రభుత్వాన్ని ఎంత సమర్థవంతంగా, విశ్వాసంగా సేవలందించామో అదే పద్ధతుల్లో ఈ కొత్త ప్రాత కూడా నిర్వర్తిస్తాం. ఈ ఎదురు దెబ్బను ఒక గుణపాఠంగా తీసుకొని, -మిగతా 3లో



## బీఆర్ఎస్‌కు కొత్త సవాల్

- సెమీ అర్బన్ స్థానాల్లో బలపడిన కమలం..
- పలు చోట్ల బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు గట్టి పోటీ
- సెమీ అర్బన్ ప్రాంతాల్లోకి కూడా బీజేపీ చొచ్చుకు వెళ్లడం బీఆర్ఎస్‌కు రాబోయే రోజుల్లో మరింత ప్రమాదం
- సెమీ-అర్బన్, రూరల్ ప్రాంతాల్లో బీజేపీకి ఆదరణ పెరిగితే కాంగ్రెస్ కంటే ఎక్కువగా బీజేపీకి నష్టం అని చాలా మంది అంచనా

హైదరాబాద్

తెలంగాణ ఎన్నికల్లో ఎవ్వరూ ఊహించని విధంగా బీజేపీ ఆశ్చర్యకర ప్రదర్శన చేసింది. బీజేపీ తరఫున పోటీ చేసిన ముఖ్య అభ్యర్థుల్లో చాలా మంది ఓడిపోయారు. గ్రేటర్ ఎన్నికల్లో సత్తా చాటిన బీజేపీ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఆశించిన స్థాయిలో సీట్లు సంపాదిస్తుందనుకున్నారు. అయితే ఎవ్వరూ ఊహించని విధంగా సెమీ-అర్బన్ స్థానాల్లో బీజేపీ అద్భుతంగా పుంజుకుంది. గత అసెంబ్లీ ఎలక్షన్స్‌తో పోల్చి చూస్తే ఈ ఎన్నికల్లో బీజేపీ చాలా బలపడింది -మిగతా 3లో

## డిసెంబర్ 6న ఇండియా కూటమి కీలక భేటీ



- రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ వంటి పెద్ద రాష్ట్రాల్లో బీజేపీ ఘనవిజయం
- ఇండియా కూటమి తదుపరి కార్యాచరణను ప్రకటించనున్నట్లు సమాచారం
- ద్రవిడ మున్నేట్ర కజగం తృణమూల్ కాంగ్రెస్‌తో సహా కూటమి భాగస్వాములకు సచాచారం



## ప్రజల తీర్పు ను స్వాగతీస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 3 ...ఈ ఎన్నికల్లో నాకు మద్దతు గా ఓట్లు వేసిన సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి అదం సంతోష్ కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సికింద్రాబాద్ లో మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన తీర్పుకు తాను స్వాగతిస్తున్నానని ఓడినా కూడా ప్రజల మధ్య ఉంటూ వారికి తన వంతు సేవాలు అందిస్తానాని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీ పథకాలఅమలుకు చిత్తశుద్ధితో కృషి చేస్తానని, ప్రతి పథకం అర్హులైన లబ్ధిదారులకు అందేలా చొరవ తీసుకుంటానన్నారు. ఎన్నికల సందర్భంగా కష్టపడి పనిచేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నేతలకు కృతజ్ఞతలన్నారు.

## కుంభం అనిల్ కుమార్ రెడ్డికి హార్దిక శుభాకాంక్షలు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఈతాప రాములు



వలిగొండ వార్త మిర్రర్ డిసెంబర్ 3యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గత 40 సంవత్సరాల చరిత్ర ను తిరగరాస్తు 26,202 భారీ ఓట్ల మెజారిటీతో గెలుపొందారు,వారికి మా యొక్క హృదయపూర్వక హార్దిక శుభాకాంక్షలు,రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలను సాధించి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో కీలక బాధ్యతలు నిర్వహించాలని కోరారు,కాంగ్రెస్ పార్టీ గెలుపుకు సహకరించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఓటరు మహాశయులందరికీ కుంభం అనిల్ రెడ్డి అభిమానులకు మా యొక్క ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.



## భువనగిరిలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం

వలిగొండ వార్త మిర్రర్ డిసెంబర్ 3యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి26,202వేల భారీ మెజారిటీతో గెలుపొందారు,గత 40 సంవత్సరాల చరిత్రను తిరగరాస్తు భువనగిరి ఖిల్లా పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం జరిగింది,కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 సంక్షేమ పథకాలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పైన ఉన్నటువంటి అభిమానం ఇవన్నీ కాకుండా బీఆర్ఎస్ పార్టీపై విసుకు చెందిన ఉద్యమకారులు.తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపడం జరిగింది. అందులో భాగంగా ఉద్యమకారులు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ని బొంద కేసి కొట్టి కాంగ్రెస్ పార్టీ కుంభం.అనిల్ కుమార్ రెడ్డి చేయి గుర్తుపై కసితో ఓటు వేసి గెలిపించారు ఉద్యమకారుల కోసం గతంలోనే. ఉద్యమకాలను గుర్తించిన పార్టీలను గెలిపిస్తామని చెప్పడం జరిగింది,అందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో 6 గ్యారంటీలలో నాలుగవది తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇచ్చి ఐదు లక్షలు ఇచ్చి ఇల్లు కట్టిస్తామని చెప్పడం.గుర్తిస్తామని ప్రకటించడంతో ఉద్యమకారులు కసితో పని చేశారుప్రజలు మార్పు కోరడం జరిగింది,దీని ఫలితమే చాలా ఏళ్ల క్రితం కాంగ్రెస్ పార్టీ భువనగిరి నియోజకవర్గంలో భారీ మెజారిటీతో గెలుపొందింది, నియోజకవర్గ ప్రజలందరూ కుంభం అనిల్ కుమార్ అభిమానులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనందోత్సవాల్లో సంబరాలు జరుపుకున్నారు.



## వేముల వీరేశం గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ శ్రేణులు

### బైక్ ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి

చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల పట్టణం లో కాంగ్రెస్ పార్టీ నాయకుల బైక్ ర్యాలీ నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం గెలవడంతో చిట్యాల పట్టణంలో స్వీట్లు పంపిణీ చేసుకుని, బాణాసంచా పేలుస్తూ, భారీ బైక్ ర్యాలీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు బైక్ ర్యాలీ నిర్వహించారు అనంతరం మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్ రెడ్డి మాట్లాడుతూ. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని అన్ని బూతులు లో వేముల వీరేశం గెలుపు కొరకు. కష్టపడి పని చేసిన.కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ ప్రజలు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని, చిట్యాల మున్సిపాలిటీని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో, చిట్యాల మున్సిపాలిటీ అన్ని విధాల అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పోకల దేవదాసు, జడల చిన్న మల్లయ్య, ఎద్దుల పూరి కృష్ణ, ఏనుగు అంజిరెడ్డి, మారగోని అంజనేయులు, రేముడాల లింగస్వామి, కోనేటి కృష్ణ, కోమటిరెడ్డి రాంరెడ్డి, జిట్టా చంద్రకాంత్, సాగర్ల గోవర్ధన్,కుక్కల మోహన్, బోడ స్వామి, పోకల యేసు ,ఎస్.కె ఇబ్రహీం, కుక్కల దిలీప్ టిల్లు, ఎండి మోబిన్, జిట్టా రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ భారీ మెజార్టీతో గెలవడం పట్ల బీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు

సికింద్రాబాద్,వార్త మిర్రర్ సికింద్రాబాద్ బి ఆర్ ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా బీఆర్ఎస్ నగర నాయకులు తెలంగాణ పెద్దన్న రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. రంగులు చల్లుకొని స్వీట్లు పంచుతూ గెలుపు పై ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజేష్ గౌడ్ మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉండే పద్మారావు గౌడ్ మరోసారి హ్యాట్రిక్ సాధించడం ప్రజా విజయం అన్నారు. అభివృద్ధి సంక్షేమం దిశగా పలు కార్యక్రమాలను చేపటైన పద్మారావు గౌడ్ ను ఆశీర్వదించి ఘనవిజయం సాధించేందుకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అన్నారు.

## ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

### ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్



వలిగొండ వార్త మిర్రర్ డిసెంబర్ 3యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడిన ఉద్యమకారులను గుర్తిస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారంగా ఉద్యమకారుల ఫోరం,రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు,ఇచ్చి గెలిపించినందున కాంగ్రెస్ పార్టీ కూడా ఉద్యమకారులకు,ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్,ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు, ఉద్యమకారుల ఉసురు తలిగి కేసీఆర్ మట్టిలో కొట్టుకుపోయాడని ఉద్యమకారులను గుర్తించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు,కాంగ్రెస్,పార్టీ అమరుల కుటుంబాలను ఉద్యమకారులను గుర్తించినప్పుడే సోనియమ్మకాల నెరవేరినట్టు అవుతుందని ఆయన అన్నారు సోనియా గాంధీ ఇచ్చిన,6 గ్యారంటీలలో నాలుగవ గ్యారంటీ పథకమైన ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు కట్టిస్తామని పెన్షన్ ఇచ్చి ప్రత్యేక గుర్తింపు ఇచ్చి మాట నిలబెట్టుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు,ఆనాడు కెసిఆర్ ని ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోబెట్టింది ఉద్యమకారుల త్యాగం వల్లనే కూర్చున్నారని, కానీ ఈ తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో ఉద్యమకారులను విస్మరించారని,ఆయన అన్నారు,తాము గతంలోనే రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారులు ప్రభుత్వాని,గద్దె దించడం కూడా పెద్ద కష్టమేం కాదని గతంలో మేము చెప్పామని ఆయన గుర్తు చేశారు, అందుకోసమే మళ్లీ గద్దె దించామని అన్నారు,ఈ సమావేశంలో సంగిశెట్టి జనార్ధన్ శ్రీనివాస్ ఎస్కే చాంద్ కళ్యాణి ఉమా తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 3 రాయికల్ పట్టణంలోని అంగడి బజార్ లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సామల్ల ప్రాసాద్,పట్టణ అధ్యక్షులు చెంగలి మహేష్ లు మాట్లాడుతూప్రతి ప్రభుత్వ పథకాలలో వికలాంగులకు ప్రత్యేక 5% రిజర్వేషన్ కేటాయించి వర్తింపజేయాలని, నిరుద్యోగులకు ఉపాధి కల్పన కు సబ్సిడీ రుణాలు అర్హులైన వారందరికీ ఇవ్వాలని,ప్రభుత్వ బ్యాక్ లాగ్ ఉద్యోగాల భర్తీ లో దివ్యంగులకు అవకాశం కల్పించాలని,ప్రవేట్ ఉద్యోగాలలో వికలాంగుల రిజర్వేషన్ అమలు చేపట్టి ప్రతి ప్రభుత్వ కార్యాలయదివ్యంగులకు కోసం ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేసి వారి సమస్యలను స్వతరమే పరిష్కరించాలి మరియు వైకల్యం ఉన్న ప్రతి దివ్యంగునికి ప్రభుత్వం వాహనం అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కన్నెపల్లి రాజారామ్, కార్యదర్శి పసుల గంగాధర్, సభ్యులు ఎల్లమల తిరుపతి, గంగ రాజం,మధిర రాజేందర్, బాలయ్య రాజన్న ముత్తయ్య మురారి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలు మార్పు కోరుకున్నారు

### పొత్తు లేకపోవడం వల్ల నష్టం ,విలేకరుల సమావేశంలో జూలకంటి

మిర్యాలగూడ, డిసెంబర్ :- 3 (వార్త మిర్రర్ )ఱఱఱతెలంగాణలో ప్రజలు మార్పు కోరుకున్నారని అందువల్లనే కాంగ్రెస్ పార్టీకి అధిక సీట్లు వచ్చాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేసీఆర్ పదేళ్ల కాలంలో ప్రజా సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు అహంకారంతో నిర్ణయాలు తీసుకున్నాడని, ఆ పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలు కూడా అహంకారంతో పాలన సాగించాలని దాని వలన ప్రభుత్వం, పాలకులపై తీవ్ర వ్యతిరేకత నెలకొందన్నారు. కేసీఆర్ పై తీవ్ర అసంతృప్తి కారణంగా టిఆర్ఎస్ పార్టీ ఓడిపోయింది అన్నారు. ముక్యంగా యువకులు, మహిళలు, కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారని చెప్పారు రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య విపరీతంగా పెరిగిపోవడం వల్ల నిరుద్యోగులు అందరూ కాంగ్రెస్కు మద్దతు తెలిపారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీలను కేవలం రెండు కూటమి లు గానే చూశారని, ప్రత్యేకంగా ఉన్న మూడో కూటమి ని చూడలేదని చెప్పారు. పొత్తు లేకపోవడం వల్ల సిపిఎంకు ఎన్నికల్లో నష్టం జరిగిందని తెలిపారు. ప్రజా సమస్యలపై ప్రజా పోరాటం నిర్వహించి భవిష్యత్తులో పార్టీ నిర్మాణానికి కృషి చేస్తామన్నారు ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, డా.మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, జగదీష్ చంద్ర, సత్యనారాయణ రావు, వీరాచారి పాపి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## లక్షలాది స్టడీ చైర్లు ఏకమైతే, ఏలే కుర్చీ కూలడం తథ్యం

మిర్యాలగూడ ,డిసెంబర్:- 3 (వార్త మిర్రర్ )తెలంగాణ రాష్ట్ర శాసనసభలు జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు విద్యార్థి ,నిరుద్యోగుల విజయంగా మిర్యాలగూడలో విద్యార్థులు సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భక్తుల లక్ష్మారెడ్డి కి శు భాకాంక్షలు తెలుపుతూ, ఈ సందర్భంగా పలువురు నిరుద్యోగులు మాట్లాడుతూ విద్యార్థులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం నిలబడలేదు, కుప్పకూలిపోవడం జరిగింది.కాబట్టి భవిష్యత్తులో ఏ ప్రభుత్వం ఏర్పడ్డ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడకూడదని, జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని, యువతకు వృత్తి నైపుణ్యాలలో శిక్షణ ఇచ్చి యువతకు మార్గదర్శకం కావాలని నిరుద్యోగులు తెలిపారు. లేకుంటే రోజులలో రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ జేఏసీ భవిష్యత్తులో కూడా ఇదే విధంగా పోరాటం, చేయాల్సినటువంటి పరిస్థితులు కల్పించవద్దని అన్నారు. నేడు తెలంగాణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపులో విద్యార్థుల పాత్ర కీలకం ఇది జగమెరిగిన సత్యం అన్నారు.విద్యార్థులు, ప్రజలను చైతన్యవంతం చెయ్యడంతో కాంగ్రెస్ గెలుపు విజయవంతం అయ్యింది



## కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేసిన ధర్మారెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ శ్రేణులు

పోచంపల్లి, వార్తా మిర్రర్: పోచంపల్లి మండల ధర్మారెడ్డి పల్లి గ్రామం లో కాంగ్రెస్ పార్టీ నాయకుల బారి ర్యాలీ భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలవడంతో ధర్మారెడ్డి పల్లి గ్రామం లో స్వీట్లు పంపిణీ చేసుకుని, బాణాసంచా పేలుస్తూ, భారీ ర్యాలీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ బూతులు స్థాయి లో కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కొరకు. కష్టపడి పని చేసిన.కాంగ్రెస్ పార్టీ నాయకులు, ధర్మారెడ్డి పల్లి గ్రామ ప్రజలు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వంగ మధుసూదన్ రెడ్డి, సామ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొమిరె విజయ్, కనక బోయిన మిను, ఆమనగంటి దేవరాజు, ఆమనగంటి శంకర్, ఆమనగంటి చిన్న శంకర్, గుడు గుంట్ల శివ, గంగాపురం జంగయ్య, కాటేపల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## మహేశ్వరం ప్రజా తీర్పు సబితమ్మకే 5 వ సారి ఎమ్మెల్యేగా సబితా ఇంద్రారెడ్డి ఘన విజయం

వార్త మిర్రర్ డిసెంబర్ 3 : మహేశ్వరం నియోజకవర్గములో 26320 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించిన సబితా ఇంద్రారెడ్డి.రిటర్నింగ్ అధికారి చేతుల మీదుగా గెలుపు పత్రాన్ని అందుకున్న సబితమ్మ.ఈ సందర్భంగా తనపై పూర్తి విశ్వాసం ఉంచి భారీ అధిక్యంతో గెలిపించిన ప్రజలందరికీ సబితా ఇంద్రారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.తన గెలుపు కోసం కష్టించి పని చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతానని పేర్కొన్నారు. తన బలం,బలగం మహేశ్వరం నియోజకవర్గ ప్రజలే అని వారి ఆశీర్వాదాలు ఎప్పటికి తనతోనే ఉంటాయన్నారు.ప్రజాప్రతినిధులకు,పార్టీ నాయకులకు ,అనుబంధ సంఘాల నాయకులకు సబితా రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా జెడ్పి చేర్మెన్ తీగల అనితా రెడ్డి,బీఆర్ఎస్ యువ నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి,కౌశిక్ రెడ్డి,కళ్యాణ్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు

## తెలంగాణలో కాంగ్రెస్ గెలుపునకు అసలు కారణాలు ఇవేనా

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి, డిసెంబర్03:తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వచ్చేసాయి. కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మెజార్టీ ఇస్తూ రాష్ట్ర ప్రజలు తీర్పు ఇచ్చారు. కాగా కాంగ్రెస్ ఈ గెలుపునకు ముఖ్యంగా ఈ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలే కారణమని తెలుస్తుంది. ఎన్నికల ప్రచారం మొదలైనప్పటి నుండి ప్రజల్లోకి తమ మెనిఫెస్టోను తీసుకెళ్లడానికి ఎక్కువ కృషి చేశారని చెప్పాలి. మధ్యతరగతి ప్రజలకు కనెక్ట్ అయ్యేలా ఈ 6 గ్యారంటీలను తయారు చేశారు. గ్యాస్ సిలిండర్ 500 కే ఇస్తామని కాంగ్రెస్ భరోసా ఇచ్చింది. రైతుల సంక్షేమం కోసం ఎటా ఎకరానికి రూ 15000/- వేలు ఇవ్వాలని కాంగ్రెస్ నిర్ణయం తీసుకున్నామని ప్రకటించింది. కళ్యాణ లక్ష్మి కింద లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చింది. కాగా ఈ పథకాలన్నీ పేద మధ్యతరగతి ప్రజలకు బాగా చేరువయ్యాయని టాక్ ఎక్కువగా వినపడుతుంది.

వార్త మిర్రర్
సోమవారం, డిసెంబరు 4, 2023



## పద్మారావు గౌడ్ గెలుపుతో సంబురాల్లో మునిగితేలిన వెళ్ళిన బీఆర్ఎస్ శ్రేణులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 3.. బీఆర్ఎస్ సికింద్రాబాద్ అభ్యర్థి పద్మారావు గౌడ్ భారీ మెజార్టీతో గెలుపొందడంతో ఓయూ మానికేశ్వరి నగర్ ప్రధాన రోడ్డులో బీఆర్ఎస్ శ్రేణులు గులాబీ రంగును చల్లుకొని సంబురాలు చేసుకున్నారు. స్వీట్లు పంచుకొని పద్మ రావు గౌడ్ గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పద్మారావు గౌడ్ తనయులు త్రినేత్ర గౌడ్, కిషోర్ గౌడ్, పాలకుర్ల శ్రీనివాస్ గౌడ్, గుండెల్లి మధుకర్, జింకల మల్లేష్, లడ్డు తో పాటు పలువురు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి సోనియమ్మకు కృతజ్ఞతలు తెలిపారు



కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, డిసెంబర్ 3– ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కం "తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ఉద్యమ ఆమరవీరుల త్యాగాలను గుర్తించి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన శ్రీమతి సోనియాగాంధీ గారికి కృతజ్ఞతగా కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన తెలంగాణ ప్రజలకు తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు,భారత్ బచావో స్టేట్ కౌన్సిల్ సభ్యులు పేట భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు.ఆదివారం కోరుట్లలోని తన కార్యాలయంలో పేట భాస్కర్ మాట్లాడుతూ మొదటి నుంచి ప్రజలు మార్పు కోరుకున్నారని దానికి తగట్టు గానే కాంగ్రెస్ చేతికి తెలంగాణ ఇచ్చి చక్కని తీర్పునిచ్చారని పేర్కొన్నారు. ఇతర ప్రాంతాలతో పాటు కోరుట్ల నియోజకవర్గంలో కూడా మేము మద్దతుగా నిలిచినప్పటికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు ఓటమికి గురికావడం బాదకరమని అయిన నిరుత్సాహపడకుండ పార్టీ శ్రేణులకు అండగ వుండాలని కోరారు. నూతన ప్రభుత్వంలో దళిత బహుజన అనగారిన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా పాలకవర్గం నిలుస్తోందని నిరుద్యోగులకు బాసటగా వుంటు ఆరు గ్యారంటీలు అమలు పరుస్తారని పేట భాస్కర్ ఆశాభావం వ్యక్తం చేశారు.



## ఓటర్ కాళ్లు మొక్కుతున్న రేడ్ల మధు

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి, డిసెంబర్ 03:వేములవాడ కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని భీమారం మండలంలోని కమ్మరిపేట గ్రామంలో కాంగ్రెస్ యువ నాయకుడు ఆది శ్రీను అభిమాని రేండ్ల మధు ఓటర్ల కాళ్ళు మొక్కి కాంగ్రెస్ పార్టీ ఆది శ్రీనివాస్ కు ఓటు వేయాలని కోరాడు.కాళ్ళు మొక్కి ఆది శ్రీనివాస్ గెలుపుకు కృషి చేసిన రేండ్ల మధు ని పలువురు అభినందించారు. విషయం తెలుసుకున్న ఆది శ్రీనివాస్, రేండ్ల మధు తన గెలుపు కోసం ఓటర్ల కాళ్ళు మొక్కడం తెలిసిందని, రేండ్ల మధు తన గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తాడాని తెలిపాడు. రేండ్ల మధు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు.



## భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ ఓటమికి ముఖ్యమైన 5 కారణాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 3తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడినప్పటినుంచి అప్రతిహతంగా పదేళ్లపాటు పాలించిన బీఆర్ఎస్ ను ప్రజలు తిప్పికొట్టారు. కాంగ్రెస్ కు స్పష్టమైన మెజారిటీని కట్టబెట్టి బీఆర్ఎస్ పట్ల తమ అసహనాన్ని ఎత్తి చూపారు. ఓటమికి ముఖ్యమైన 5 కారణాలు ఇవే..ధరణి పోర్టల్ : ధరణి పోర్టల్ పేరుతో జరుగుతున్న దుర్మార్గాలు బీఆర్ఎస్ కు గట్టి దెబ్బ కొట్టాయి. ధరణి పోర్టల్ వల్ల కౌలు రౌతులు, పోడురైతులు తీవ్రంగా నష్టపోయారు. భూస్వాములకే ఇది బాగా ఉపయోగపడిందన్న విమర్శులు ఉన్నాయి. చాలాచోట్ల ప్రజలకు పంచిన భూములు కూడా ధరణిలో ఆయా భూస్వాముల పేరుతో ఉండడం, రైతుబంధు కూడా వారికే అందుతున్న ఘటనలు ఉన్నాయి. ఏళ్ల తరబడి తమ పేరుమీదే ఉన్న భూములు పోర్టల్ లో వేరే వారి పేరుమీద చూపించడం తీవ్ర అసహనానికి గురిచేసింది.అవినీతి, అధికార దాహం : కాలేశ్వరం లాంటి ప్రాజెక్టుల్లో లక్షల కోట్ల అవినీతి. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాలేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ బ్యారేజ్ లో పగుళ్లు రావడం అధికార పార్టీ అవినీతిని బట్టబయలు చేసింది. నాణ్యతా లోపాలను ఎత్తి చూపింది. దీనికి తోడు అన్ని ప్రాజెక్టులు, పథకాలు, పనుల్లో తీవ్రంగా పెరిగిపోయిన అవినీతితో ప్రజలు విసిగిపోయారు. మరోవైపు నాయకుల అధికార దాహం కూడా దీనికి ఒక కారణమే. నిరుద్యోగ సమస్య : తెలంగాణ వస్తే లక్షల ఉద్యోగాలు వస్తాయని యువతకు ఉపాధికి హామీ ఇచ్చిన ప్రభుత్వం గడిచిన పదేళ్లలో కూడా అనుకున్న స్థాయిలో ఉద్యోగాలు కల్పించలేదు. పైగా నోటిఫికేషన్లు వేయకపోవడం, వేసిన వాటికి పేపర్లు లీకవడం, ఇంటర్ లీకేజీ, ఏపీపీఎస్సీ లీకేజి, గ్రూప్స్ ఎగ్జామ్స్ వాయిదా... గందరగోళం యువతలో అసహనాన్నిపెంచింది. ప్రతీ రంగంలోనూ ఉద్యోగాల సంఖ్య పెరగకపోగా, తగ్గిపోయింది.వనరుల దోపిడి: తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డ తరువాత ఇసుక మాఫియా విపరీతంగా పెరిగిపోయింది. మరోవైపు గనులలో దోపిడీ పెరిగింది. భూకబ్జాలు పెరిగాయి. బంగారు తెలంగాణ చేస్తామంటూ అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ఎక్కడ ఖాళీ భూమి కనబడితే అక్కడ భూములను కబ్జా చేయడం. ప్రభుత్వ భూములను వేలం వేయడం లాంటివి ప్రజల్లో అపనమ్మకాన్ని పెంచాయి.సంక్షేమ పథకాలు : దళితబంధు, షాదీ ముబారక్, బీసీబంధు, కౌలు రైతులకు చోటు లేని రైతుబంధు పథకాలు దెబ్బతీశాయి.ముఖ్యంగా ఆయా పథకాల లబ్దిదారులు అధికార పార్టీల అనుచరులే కావడం తీవ్ర అసంతృప్తికి కారణం అయ్యింది. రైతుబంధు పథకం సామాన్య రైతులకు మాత్రమే ఇవ్వవలసింది కానీ వందల ఎకరాల ఉన్న భూస్వాములకు కూడా రైతుబంధు ఇవ్వడం పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అయింది. ఇక చివరగా స్పష్టమైన మెజారిటీతో రాష్ట్రమంతా కాంగ్రెస్ వేవ్ ఉండడం ప్రాధానకారణం.

# కాంగ్రెస్ పార్టీ గెలుపుతో చింతపల్లి చౌరస్తాలో పార్టీ నాయకుల సంబరాలు



చింతపల్లి వార్త మిర్రర్ డిసెంబర్ 3 తెలంగాణలో కాంగ్రెస్ గెలుపు ఖాయం కావడంతో దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి మండలంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆదివారం ఘనంగా సంబరాలు జరుపుతున్నారు. డిజె సౌండ్ సిస్టంతో కూడలిలో ర్యాలీగా ఊరేగింపు జరిపి చౌరస్తాలో బాణాసంచా కాల్చి కేక్ కట్ చేయించి మిఠాయిలు పంచుకుని ఆనం దోత్సవాలలో మునిగితేలారు. అనంతరం దేవరకొండ కాంగ్రెస్ అభ్యర్థి నేనావత్ బాలు నాయ క్, బీఆర్ ఎస్ ప్రత్యర్థి రమావత్ రవీంద్ర కుమార్ పై 30,021 ఓట్లభారీ మెజారిటీతో గెలు పొందిన సందర్భంగా త్వరలో ప్రమాణస్వీకారం చేయబోతున్న నేనావత్ బాలు నాయక్ కు శు భాకాంక్షలు తెలిపారు. చౌరస్తా వద్ద చింతపల్లి ప్రథమ పౌరుడు, ముచ్చర్ల యాదగిరి కార్యకర్తల సమక్షంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రసంగించారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావడానికి రేవంత్ రెడ్డి, సీనియర్ నాయకులతో కలిసి తీవ్ర కృషి చేసారని,కష్టానికి తగిన ఫలితం దక్కిందని,తెలంగాణ ప్రజలు మార్పు కోరుకున్నారని, ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా పాలన సాగిస్తున్న రాష్ట్రంలోని సైకో పాలనకు సైతం చరమగీతం పాడటం జరిగిందని స్పష్టం చేశారు. బాలు నాయక్ గెలుపుకు చింతపల్లి మండల కార్యకర్తలు, ముఖ్య నాయకులు అహోరాత్రులు పనిచేసి గెలుపు బాటలు వేశారని, పది సంవత్సరాలు బిఆర్ఎస్ అవినీతి పాలనలో విసిగిపోయిన ప్రజలు సరియైన తీర్పునిచ్చారని ఆయన పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలు ఓటర్లను ప్రభావితం చేశాయని అదేవిధంగా టిఆర్ఎస్ వైఫల్యాలను ఎండగడుతూ గ్రామాల్లో గడపగడపకు స్థానిక నాయకులు వివరించినందుకు ప్రజలు అర్థం చేసుకొని కాంగ్రెస్ పార్టీకి సహకరించి పట్టం కట్టారని, వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. చింతపల్లి గ్రామ అభివృద్ధికి గత నాలుగున్నర సంవత్సరాలుగా సర్పంచ్ గా కృషి చేస్తున్నానని, నియోజకవర్గంలో, రాష్ట్రంలో అధికారం లేకున్నా చాలా ఇబ్బందులు ఎదుర్కొని గ్రామ అభివృద్ధి చేశానని అధికార పార్టీ వాళ్లు ఎన్నో ఇబ్బందులకు గురిచేసినా ఒకే లక్ష్యంతో చింతపల్లిలో నాపార్టీ ఆత్మీయులను నమ్ముకుని మొక్కవోని ధైర్యంతో నా ప్రయాణం కొనసాగించానని, ఎంతోమందికి ఎన్నో రకాల సహాయాలు అందించానని సభాముఖంగా తెలియజేశారు. ఇకఅధికారంలోకి పార్టీ వచ్చినందుకు సంతోషంగా ఉందని,ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీ వాగ్దానాలు తప్పనిసరిగా అమలయ్యేందుకు కృషి చేస్తానని తెలిపారు.అదేవిధంగా గ్రామాభివృద్ధిలో భాగంగా చింతపల్లి చౌరస్తా నుండి పాత ఊరు శివాలయం వరకు రెండు లైన్ల రోడ్డు ఏర్పాటు చేసి సెంట్రల్ లైటింగ్ త్వరలోనే చేయిస్తానని, ఇల్లులేని చాలామంది బీద ప్రజలు ఉన్నారని టిఆర్ఎస్ హయాంలో సరిగ్గా పరిశీలించకుండానే డబుల్ బెడ్ రూములు, స్థలాలు ఇచ్చారని అన్నారు. ఇల్లు గాని, స్థలాలు గాని లేనివారికి ముందుగా పారదర్శకంగా పరిశీలించి తప్పనిసరిగా ఇల్లు, లేదా స్థలాలు వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యకు ప్రాముఖ్యత ఇస్తానని చింతపల్లి మండలానికి డిగ్రీ కళాశాల వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. చింతపల్లిలో గవర్నమెంట్ భూమిని కొందరు కాజేశారని, ఆ భూమి వెనుకకు రప్పించి సుమారు నాలుగు ఎకరాల్లో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. కొన్ని సందర్భాల్లో ప్రజలకు పార్టీలకతీతంగా సహాయ సహకారాలు అందించినా మరిచారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చింతపల్లి గ్రామ ప్రజలందరూ తండోప తండాలుగా చౌరస్తాకు తరలివచ్చి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి ప్రసంగాన్ని విని చాలా ఆనందించారు. తన సొంత నిధులతో గ్రామానికి అంబులెన్స్ బహుకరించిన విషయాన్ని గుర్తు చేసుకొని గ్రామానికి ఆయన చేసిన సేవలను ప్రజలు కొనియాడారు. ఎన్నికల్లో పార్టీ గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా మరొక్కసారి ధన్యవాదాలు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఉపసర్పంచ్ సలీం, ఎంపీటీసీ నల్లవెల్లి సదానందం, కో ఆప్షన్ మెంబర్ ఎండి జహంగీర్, పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, చింతపల్లి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గోవిందు రవికుమార్, కందుకూరి గిరి, ఎలిమినేటి నరసింహ్మా, గోవిందు యాదగిరి, భోగరాజు మధు, ముచ్చర్ల కృష్ణ, చెట్లపల్లి ప్రసాద్, చెట్లపల్లి సత్యనారాయణ, నాయకులు కాసారపు శ్రీను, రియాజ్ పాషా, ఏం.డి భాబి జానీ, కొప్పుల శ్రీను, గజ్జ శ్రీను, ఎం.డి సలీం, రాము, గూడెల్లి కోటేష్, గూడెల్లి రాజేష్, బోడ వెంకటయ్య, గుడెల్లి వెంకటయ్య, ఎల్లంకి వెంకటయ్య, గంట జగదీష్, అఫ్జల్, ముచ్చర్ల శివ, తదితరులు పాల్గొన్నారు.



## పట్నంలో కాంగ్రెస్ గెలుపుతో సంబరాలు

అబ్దుల్లాపూర్ మెట్, వార్త మిర్రర్ : ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఆదివారం వెలువడిన ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డిపై 40127 ఓట్ల అత్యధిక మెజారిటీతో గెలుపొందారు. తుర్కయంజల్ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు కలిసి మిఠాయిలు ఒకరికొకరు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఎన్ఎస్ఆర్ నగర్ కాలనీ, రాగన్నగూడ, పాటి గూడ, తుర్కయ ంజల్ తదితర ప్రాంతాలలో కాంగ్రెస్ నాయకులు నినాదాలు చేసుకుంటూ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకున్నారని, తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి నేటితో కాలం చెల్లిందని అన్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాలుగా తెలంగాణ ప్రజలను మోసం చేస్తూ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొత్త కురుమ శివకుమార్, తాటి చెట్టు అశోక్ గౌడ్, కౌన్సిలర్ మెతరి అనురాధ దర్శన్, కొత్త కురుమ కుమార్, మహిళా నాయకురాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## భువనగిరి లో కాంగ్రెస్ ఘనవిజయం.! హస్తమయమైన భువనగిరి

### 40 ఏళ్ల చరిత్రను తిరగ రాసిన కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిభువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించింది 40 ఏళ్ల చరిత్రను తిరగరాసిన కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి అధికార పార్టీ బిఆర్ఎస్ అభ్యర్థి పైళ్ళ శేఖర్ రెడ్డిని చిత్తుగా ఓడించిన కుంభం అనిల్ కుమార్ రెడ్డి అధికార పార్టీ అభ్యర్థి మద్యం డబ్బు ఎంత ఖర్చు పెట్టినా నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ నే నమ్ముకున్నారు ప్రజలు కాంగ్రెస్ హామీలు 6 గ్యారంటీలకు భువనగిరి నియోజకవర్గ ప్రజలు ఆకర్షితులయ్యారు కాంగ్రెస్ తోటే ప్రజా సంక్షేమం అభివృద్ధి జరుగుతుందని బలంగా నమ్మిన నియోజకవర్గ ప్రజలు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని ఘనంగా గెలిపించారు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి కాంగ్రెస్ క్యాడర్ కూడా ఎంతో శ్రమించి గెలుపుకు కృషి చేశారని తెలుస్తుంది రాష్ట్రంలో కాంగ్రెస్ గెలవడం భువనగిరి నియోజకవర్గ అభివృద్ధి కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతిలోనే ఉందని నమ్ముతున్నారు భువనగిరి నియోజకవర్గ ప్రజలు ప్రజలు



## లక్ష్మీపూర్ గ్రామంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 3సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే గా కవ్వంపల్లి సత్యనారాయణ గెలుపు సందర్భంగా లక్ష్మీపూర్ గ్రామంలో విజయోత్సవ సంబరాలలో భాగంగా కేక్ కట్ చేసి,డీజె సౌండ్ సిస్టమ్ తో ప్రధాన కూడలిలో ర్యాలీగా బయలుదేరి ప్రధాన కూడలిలలో బాణా సంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.అనంతరం బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చుతామని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కల్వకుర్తి ఎమ్మెల్యే గా కసిరెడ్డి నారాయణరెడ్డి ఘనవిజయం

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 3కల్వకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ ఎమ్మెల్యే గా ఘనవిజయం సాధించిన కసిరెడ్డి నారాయణరెడ్డి 5410 ఓట్ల మెజార్టీతోటి ఘనవిజయం సాధించారు.

## బీర్ల ఐలన్న విజయం కోసం కృషి చేసిన పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 03 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఎన్నో కష్ట నష్టాలు అవమానాలు చీత్కారాలు భరించి నీతిగా నిజాయితీగా ఐలన్న గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం అభిమానం కసి పట్టుదలతో పని చేసిన ఆత్మకూరు(ఎం) పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెల్పిన పట్టణ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు పోతగాని మల్లేషం గౌడ్.





## ఆలేరులో బీర్ల గెలుపుతో తిమ్మాపురంలో కాంగ్రెసు పార్టీ శ్రేణుల ఆనందోత్సాహాలతో భారీ ఊరేగింపు

ఆత్మకూరు (ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 03 :యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం తిమ్మాపురం గ్రామంలో ఆదివారం రోజు రాత్రి ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యునిగా ఎన్నికైన సందర్భంగా కాంగ్రెసు పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు ఆనందోత్సాహాలతో భారీఎత్తున ర్యాలీ తీసి ఊరంతా తీరుగుతూ.. కాంగ్రెసు జిందాబాద్, బీర్ల ఐలయ్య జిందాబాద్ అంటు,బీర్ల నాయకత్వం వర్ధిల్లాలి అంటు ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోమిరెల్లి రాంరెడ్డి, ఉప సర్పంచ్ తోల్పునూరి అంజయ్య గౌడ్, మాజీ సర్పంచులు కోస్న కిష్టయ్య యాదవ్, కోస్న లక్ష్మమ్మ యాదవ్, మాజీ ఉప సర్పంచ్లు తోల్పునూరి రాజయ్య గౌడ్, నాగం శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు తుమ్మల సుదర్శన్ రెడ్డి,కాంగ్రెసు పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గొడ్డటి ఎల్లయ్య యాదవ్, కోల మచ్చగిరి, కోస్న నరేష్, నోముల అంజిరెడ్డి, కోమిరెల్లి వెంకట్ రెడ్డి, నోముల విఠల్ రెడ్డి, వార్డు మెంబర్లు కోస్న అంజయ్య యాదవ్,తోటకూరి సంధ్య మల్లేష్,యూత్ నాయకులు కోస్న మల్లేష్ యాదవ్, కోమిరెల్లి నరెందర్ రెడ్డి, తుమ్మల అంజమ్మ సుదర్శన్ రెడ్డి,కోల సుజాత మల్లయ్య గౌడ్, కోల పద్మ, కోల అంజయ్య గౌడ్, కోల భాగ్యమ్మ, తోల్పునూరి చంద్రయ్య గౌడ్, బొంత మల్లయ్య, పూలమ్మ, వేముల సైదులు, బట్టు రామచంద్రయ్య, బట్టు యాదయ్య, సిపిఐ నాయకులు కోల మల్లయ్య గౌడ్,కోమిరెల్లి గణేష్ రెడ్డి, తుమ్మల నరెందర్ రెడ్డి, కోస్న శైలజా, కోస్న రాజమ్మ, తోల్పునూరి రమేష్ గౌడ్, దిగోజు నర్సింహ చారి,నోముల అచ్చమ్మ, తుమ్మల సత్యనారాయణ రెడ్డి, కౌకుంట్ల సంధ్య, కవిత, మేడోజు శ్రీనివాస్, మహ్మద్ యూనుస్ పాషా, తదితరులు భారీగా పాల్గొన్నారు.

## ఉపాధి హామీ ఉద్యోగులను హీనంగా చూస్తే వారు మంచి బహుమతి అందించారు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 03 : తెలంగాణ రాష్ట్రంలో ఉపాధిహామీ ఉద్యోగులు చాలా చిన్నోళ్లని , వీళ్ళను గొర్లకన్న హీనంగా చూసిన పర్వలేదన్న భావం , మేము , మా రాజ్యం ఇది మా కొరరి అని అధికార దర్పం చూపిస్తే ప్రతి అంశాన్నికి కాలం సమాధానం చెప్తుంది.. మాకు పేస్కేల్ ఇవ్వమని చేతులు పట్టుకుని బతిమిలాడినం , యూనివర్సిటీ లో పీజీలు చదివినం , ఇవి ఉద్యోగాలని నమ్మి , భావించి మా 20 సం //ల విలువైన జీవితాన్ని , గ్రామీణ పేదల అభ్యున్నతికి పాటుపడ్డాం ... నోటిఫికేషన్ ద్వారా అప్లై చేసిపరీక్షలు రాసి ,మెరిట్ ,రోస్టర్ ,రిసర్వేషన్ మెంటన్ చేసి పోస్టింగ్ ఇచ్చి , ఈ రోజు మీవి కాంట్రాక్ట్ ఉద్యోగాలు అంటే ,..కాంట్రాక్ట్ ఉద్యోగులు 20 ఏండ్లు అలాగే ఉంటాయా .. ?? ,రెగులర్ కావా ... ??,చట్టంలో ఏ క్లాస్ , ఏ పాయింట్ రెగులర్ చేయడానికి లేవా .. ?? చెయ్యలనుకుంటే అనేక దారులు ఉంటాయి ... కానీ , అనుకునేదెన్నడు .. ?? ప్రభుత్వాలకు పట్టదా ... ?? మేము ఈ రాష్ట్ర పౌరులం , ఇక్కడ ఉన్నత విద్యలు చదుకున్నాం , మా రాష్ట్రం మాకు కావాలని అందరిలాగే పిడికెడు ఎక్కువే కొట్లాడినం .. మా రాష్ట్రంలో మమ్మల్నే పరాయి వారిగా చూసి , పొరుగువారిగా చూసి , బానిసలుగా చిత్రీకరిస్తే .... తిరుగుబాటు ఎపుడైనా రావచ్చు అనేది ... కళ్ళముందు కనైపిస్తుంది ... మేము ప్రపంచ రాజకీయాలను ,దేశ రాజకీయాలను , రాష్ట్ర రాజకీయాలతో పాటు గల్లీ రాజకీయాలను కూడా అర్థం చేసుకోగలం , మేమంతా ఈ రాష్ట్ర ఓటర్లం అని మర్చిపోయారు... పొట్టోని పొడుగోడు కొడితేపొడుగొన్ని పోషమ్మ కొట్టిందంటకాలం అందరికి సమాధానం చెప్తుంది ... ముందు మనుషులం ...తరువాత ఉద్యోగులం ..... అణిచివేత ఎక్కువైతే ..తిరుగుబాటు తప్పదు .ఇది తెలంగాణ ..పోరాటాల గడ్డ ..తిరుగుబాటు అనే పౌడర్ ను తిలకంగా పెట్టుకున్న వీరుల గడ్డ...నచ్చితే ఎత్తుకుంటాం .లేదంటే... పడేసి..ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి



## సంజయ్ కుమార్ విజయంతో కిష్టంపేటలో అంబరాన్ని అంటిన సంబరాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 3శాసనసభ ఎన్నికల్లో జగిత్యాల నియోజకవర్గం నుండి డాక్టర్ సంజయ్ కుమార్ తిరిగి విజయం సాధించడం పై రాయికల్ మండలం కిష్టంపేట బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. టపాకాయలు కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ప్రజా నాయకుడైన సంజయ్ కుమార్ ఎల్లప్పుడు ప్రజల గురించి ఆలోచించే, ప్రజల కొరికే పని చేసే నాయకుడిని తిరిగి ఎన్నుకున్నందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో వాడవాడకు భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ గ్రామ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు.

## క లీడర్ అని చెప్పుకునే ఒక నాయకునికి మాత్రమే ఇది అంకితంలి "సాధారణ కార్యకర్తల ఆవేదన"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 03 : నా వెనుక 100 మంది ఓట్లు ఉన్నాయి వంద మందితో వేయిస్తాను వందమంది నా వెంట ఉంటారు అని విర్రవీగే నాయకులకి ఒకటే చెపుతున్న. కార్యకర్త లేనిది ఏ లీడర్ కూడా ఏమి చేయలేడు ఒక కార్యకర్త తోటే నీ బ్రతుకు అని ఒక లీడర్ గుర్తించుకోవాలి అది నీ వెంబడి తిప్పుకుంటున్నావంటే నీ సొంత లాభాల కోసం కానీ కార్యకర్త లేనిది నీవు లేవు అని గమనించు కార్యకర్తలు కార్యకర్త లేనిది పని లేదని తెలుసుకో. ఒక్క కార్యకర్త లేకపోతే క్యాడరేలేదు ఒక్క కార్యకర్త లేకపోతే పార్టీ లేదు. ఏ ఒక్క లీడర్ అయినా దమ్ముంటే వారి గుండె మీద చేయి వేసుకొని నా వెంట నన్ను నమ్మిన నా జనం కార్యకర్త వాళ్లకు నేను న్యాయం చేస్తున్నా వాళ్ళు నా కోసం వస్తున్నారు అని చెప్పుకో గలిగే దమ్మున్న లేదా మంచి మనసున్న లీడర్ ఒక్కడు కూడా ఉండడు ప్రతి ఒక్కరు ఒక కార్యకర్తను అడ్డుపెట్టుకొని మార్కులు కొట్టేయాలని చూసే చెత్త నాయకులుగా మాత్రమే మిగిలిపోతారని ఒక సాధారణ కార్యకర్త ఆవేదన వ్యక్తం చేశారు.



## ఓయూలో విద్యార్థుల సంబరాలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 3... తెలంగాణలో నియంత పాలన అంతమైందని పీసీసీ మాజీ జాయింట్ సెక్రెటరీ, ఓయూ పరిశోధక విద్యార్థి ఏగూరి ఉదయ్ కుమార్, టీజీవీపీ రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి ప్రశాంత్, ఓయూ జేఏసీ అధ్యక్షులు తూము నవీన్ యాదవ్ పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పూర్తి మేజార్టీ సాధించిన సందర్భంగా. ఓయూ ఆర్ట్స్ కాలేజీ వద్దకు పెద్ద సంఖ్యలో విద్యార్థు, నిరుద్యోగులు, విద్యార్థి నాయకులు చేరుకున్నారు. ఆర్ట్స్ కాలేజీ ఎదుట ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏగూరి ఉదయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై పెద్ద ఎత్తున నినాదాలతో విజయోత్సవ కేక్ ను కట్ చేసి, బాణసంచ కాల్చారు. తెలంగాణలో నియంత పాలన అంతమైందని ప్రజలు, నిరుద్యోగుల జీవితాలతో చలగాటమాడిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధిచెప్పారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఓటమికి ఓయూ, కేయూ విద్యార్థి జేఏసీ, టీఎస్ జాక్, నిరుద్యోగ జేఏసీ నాయకులు రాష్ట్ర వ్యాప్తంగా ప్రచచారం చేశారని కొనియాడారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంక్షేమ పాలన కొనసాగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.




## కాంగ్రెస్ గెలుపుతో తార్నాక లో భారీ ర్యాలీ.. సంబురాలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 3.. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు లాలాపేట్ తార్నాక ప్రధాన రోడ్డులో భారీ ర్యాలీ నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. పార్టీ జెండాలతో లాలాపేట్ నుంచి తార్నాక చౌరస్తా వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. మిఠాయిలు పంచుతూ సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ యువజన విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కిషోర్ యాదవ్, అడ్వకేట్ నూతన్ క్రాంతి, ఎల్ ఎల్ బి శ్రీనివాస్, రవి, అభిషేక్, రామ్ లాల్, లడ్డు ముదిరాజ్, సృజన్ గౌడ్, ప్రవీణ్ లాల్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపుతో చింతపల్లి చౌరస్తాలో పార్టీ నాయకుల సంబరాలు

చింతపల్లి వార్త మిర్రర్ డిసెంబర్ 3 తెలంగాణలో కాంగ్రెస్ గెలుపు ఖాయం కావడంతో దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి మండలంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆదివారం ఘనంగా సంబరాలు జరుపుతున్నారు. డిజె సౌండ్ సిస్టంతో కూడలిలో ర్యాలీగా ఊరేగింపు జరిపి చౌరస్తాలో బాణాసంచా కాల్చి కేక్ కట్ చేయించి మిఠాయిలు పంచుకుని ఆనందోత్సవాలలో మునిగితేలారు. అనంతరం దేవరకొండ కాంగ్రెస్ అభ్యర్థి నేనావత్ బాలు నాయక్, బీఆర్ ఎస్ ప్రత్యర్థి రమావత్ రవీంద్ర కుమార్ పై 30,021 ఓట్లభారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా త్వరలో ప్రమాణస్వీకారం చేయబోతున్న నేనావత్ బాలు నాయక్ కు శుభాకాంక్షలు తెలిపారు. చౌరస్తా వద్ద చింతపల్లి ప్రధమ పౌరుడు, ముచ్చర్ల యాదగిరి కార్యకర్తల సమక్షంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రసంగించారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావడానికి రేవంత్ రెడ్డి, సీనియర్ నాయకులతో కలిసి తీవ్ర కృషి చేసారని,కష్టానికి తగిన ఫలితం దక్కిందని,తెలంగాణ ప్రజలు మార్పు కోరుకున్నారని, ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా పాలన సాగిస్తున్న రాష్ట్రంలోని సైకో పాలనకు సైతం చరమగీతం పాడటం జరిగిందని స్పష్టం చేశారు. బాలు నాయక్ గెలుపుకు చింతపల్లి మండల కార్యకర్తలు, ముఖ్య నాయకులు అహోరాత్రులు పనిచేసి గెలుపు బాటలు వేశారని, పది సంవత్సరాలు బిఆర్ఎస్ అవినీతి పాలనలో విసిగిపోయిన ప్రజలు సరియైన తీర్పునిచ్చారని ఆయన పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలు ఓటర్లను ప్రభావితం చేశాయని అదేవిధంగా టిఆర్ఎస్ వైఫల్యాలను ఎండగడుతూ గ్రామాల్లో గడపగడపకు స్థానిక నాయకులు వివరించినందుకు ప్రజలు అర్థం చేసుకొని కాంగ్రెస్ పార్టీకి సహకరించి పట్టం కట్టారని, వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. చింతపల్లి గ్రామ అభివృద్ధికి గత నాలుగున్నర సంవత్సరాలుగా సర్పంచ్ గా కృషి చేస్తున్నానని, నియోజకవర్గంలో, రాష్ట్రంలో అధికారం లేకున్నా చాలా ఇబ్బందులు ఎదుర్కొని గ్రామ అభివృద్ధి చేశానని అధికార పార్టీ వాళ్లు ఎన్నో ఇబ్బందులకు గురిచేసినా ఒకే లక్ష్యంతో చింతపల్లిలో నాపార్టీ ఆత్మీయులను నమ్ముకుని మొక్కవోని ధైర్యంతో నా ప్రయాణం కొనసాగించానని, ఎంతోమందికి ఎన్నో రకాల సహాయాలు అందించానని సభాముఖంగా తెలియజేశారు. ఇకఅధికారంలోకి పార్టీ వచ్చినందుకు సంతోషంగా ఉందని,ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీ వాగ్దానాలు తప్పనిసరిగా అమలయ్యేందుకు కృషి చేస్తానని తెలిపారు.అదేవిధంగా గ్రామాభివృద్ధిలో భాగంగా చింతపల్లి చౌరస్తా నుండి పాత ఊరు శివాలయం వరకు రెండు లైన్ల రోడ్డు ఏర్పాటు చేసి సెంట్రల్ లైటింగ్ త్వరలోనే చేయిస్తానని, ఇల్లులేని చాలామంది బీద ప్రజలు ఉన్నారని టిఆర్ఎస్ హయాంలో సరిగ్గా పరిశీలించకుండానే డబుల్ బెడ్ రూములు, స్థలాలు ఇచ్చారని అన్నారు.



ఇల్లు గాని, స్థలాలు గాని లేనివారికి ముందుగా పారదర్శకంగా పరిశీలించి తప్పనిసరిగా ఇల్లు, లేదా స్థలాలు వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యకు ప్రాముఖ్యత ఇస్తానని చింతపల్లి మండలానికి డిగ్రీ కళాశాల వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. చింతపల్లిలో గవర్నమెంట్ భూమిని కొందరు కాజేశారని, ఆ భూమి వెనుకకు రప్పించి సుమారు నాలుగు ఎకరాల్లో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. కొన్ని సందర్భాల్లో ప్రజలకు పార్టీలకతీతంగా సహాయ సహకారాలు అందించినా మరిచారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చింతపల్లి గ్రామ ప్రజలందరూ తండోప తండాలుగా చౌరస్తాకు తరలివచ్చి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి ప్రసంగాన్ని విని చాలా ఆనందించారు. తన సొంత నిధులతో గ్రామానికి అంబులెన్స్ బహుకరించిన విషయాన్ని గుర్తు చేసుకొని గ్రామానికి ఆయన చేసిన సేవలను ప్రజలు కొనియాడారు. ఎన్నికల్లో పార్టీ గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా మరొక్కసారి ధన్యవాదాలు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఉపసర్పంచ్ సలీం, ఎంపీటీసీ నల్లవెల్లి సదానందం, కో ఆప్షన్ మెంబర్ ఎండి జహంగీర్, పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, చింతపల్లి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గోవిందు రవికుమార్, కందుకూరి గిరి, ఎలిమినేటి నరసింహ్మా, గోవిందు యాదగిరి, భోగరాజు మధు, ముచ్చర్ల కృష్ణ, చెట్లపల్లి ప్రసాద్, చెట్లపల్లి సత్యనారాయణ, నాయకులు కాసారపు శ్రీను, రియాజ్ పాషా, ఏం.డి భాబి జానీ, కొప్పుల శ్రీను, గజ్జ శ్రీను, ఎం.డి సలీం, కాసరపు లక్ష్మణ్, రాము, గూడెల్లి కోటేష్, గూడెల్లి రాజేష్, బోడ వెంకటయ్య, గుడెల్లి వెంకటయ్య, ఎల్లంకి వెంకటయ్య, నల్లవెల్లి సైదులు, గంట జగదీష్, అఫ్జల్, ముచ్చర్ల శివ, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ ర్యాలీ

చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో వేముల వీరేశం అత్యధిక మెజార్టీ వచ్చినసందర్భంగా విజయోత్సవ ర్యాలీ. డిసిసి ఉపాధ్యక్షుడు కందిమల్ల శశి పాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాట%శీ% వెంకటేశం, గ్రామ శాఖ అధ్యక్షులు నీలకంఠం లింగస్వామి ఆధ్వర్యంలో భారీ విజయోత్సవ ర్యాలీ కాంగ్రెస్ పార్టీ పాల్గొన్నారు



## బీఆర్ఎస్ గెలుపుతో ఎర్రకుంటలో సంబురాలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 3.. ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో బీఎల్అర్ గెలుపొందిన సందర్భంగా ఎర్రగుంట లో బీఆర్ఎస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. బస్తీలో స్వీట్లు పంచుతూ హర్షం వ్యక్తం చేశారు. భారీ మెజార్టీతో లక్ష్మారెడ్డి ని ప్రజలు ఆదరించి గెలిపించారని ఈ సందర్భంగా నాయకులు జంగం అశోక్, అనిల్ సర్వదే పేర్కొన్నారు. బి ఎల్ ఆర్ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు.



## మానకొండూర్ నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు జోరుగా సంబరాలు

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 3తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో మానకొండూర్ నియోజక వర్గంలో ఆదివారం రోజున కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఎస్ ఆర్ ఆర్ కలశాలలో నిర్వహించిన ఓట్ల లెక్కింపులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సమీప బిఆర్ ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్ పై 31,713 ఓట్ల బారి మెజారిటీతో విజయం సాధించారు.2009 లో అరెపల్లి మోహన్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా ఏన్నికవ్వగా 2014,2018 జరిగిన శాసనసభ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి రసమయి బాలకిషన్ రెండు ధపాలుగా ఎమ్మెల్యేగాఎన్నికయ్యారు.సుమారు పదేండ్ల తరువాత మానకొండూర్ నియోజకవర్గ ములోని కాంగ్రెస్ పార్టీ కార్యలయం వద్ద కాంగ్రెస్ నాయకులు,సిపిఐ నాయకులు సంబరాలు చేసుకున్నారు.మానకొండూర్ నియోజక వర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల సంబరాలుమానకొండూర్ నియోజక వర్గ ఎమ్మెల్యేగా కవ్వంపల్లి సత్యనారాయణ విజయం సాధించడంపై బెజ్జంకి మండల ప్రజలు, ఆయా గ్రామాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు విజయోత్సవ సంబురాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నలభై సంవత్సరాలు తర్వాత హస్త గతమైన భువనగిరి "నలభై ఏళ్ళ చరిత్రని తిరగరాసిన యోధుడు"



"దొరల పాలనని సాగనంపి ప్రజల పాలన తెచ్చిన నాయకుడు"ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 03 : నేడు జరిగిన శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపులో భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి పదేళ్ల బీఆర్ఎస్ గడీల పాలనని బద్దలు కొట్టి భువనగిరి ప్రజలని విముక్తుల్ని చేస్తూ 26 వేల అత్యధిక మెజారిటీతో విజయం సాధించారు...40 ఏళ్ళ నుండి అలుముకున్న కారు చీకటిని తొలగిస్తూ భువనగిరి ఖిల్లాపై వెలుగుల కాంగ్రెస్ జెండాని ఎగరవేసి అసెంబ్లీలో అడుగు వేయనున్న భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి ..జై కాంగ్రెస్ –జై జై కాంగ్రెస్

## జిల్లాలో హస్తం హవా 3స్థానాలు కాంగ్రెస్ కైవసం

### చెన్నూరులో గడ్డం వివేక్ వెంకటస్వామి మంచిర్యాలలో కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు బెల్లంపల్లిలో గడ్డం వినోద్ ల గెలుపు

### ప్రభావం చూపని బిఆర్ఎస్ అభ్యర్థులు



మందమర్రి డిసెంబర్ 3: వార్త మిర్రర్మంచిర్యాల జిల్లాలో కాంగ్రెస్ పార్టీ హవా ఏకపక్షంగా కొనసాగింది. ఏ దశలోనూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులపై పోటీ ఇవ్వలేకపోయారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ హస్తం అభ్యర్థులు పాగావేశారు. దీంతో జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ తన ప్రాతినిధ్యం కోల్పోయింది. తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల ఫలితాలు–2023లో జిల్లాలో మూడు నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కైవసం చేసుకున్నారు.చెన్నూరు లో వివేక్ గెలుపు...చెన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వివేక్ వెంకటస్వామి తన సమీప ప్రత్యర్థి, బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ పై 37,189 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఎన్నికల ఫలితాల లెక్కింపు మొదటి నుండే వివేక్ బాల్క సుమన్ పై ఆధిక్యం ప్రదర్శించగా, 9వ రౌండ్ ముగిసేసరికే బాల్క సుమన్ తన ఓటమిని అంగీకరించి, ఎన్నికల కౌంటింగ్ కేంద్రం నుండి బయటకు వెళ్ళిపోగా, అప్పటి నుండే చెన్నూరు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వివేక్ వెంకటస్వామి ఘన విజయాన్ని స్వాగతిస్తూ, నియోజక వర్గంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. వివేక్ గెలుపు అధికారికంగా ప్రకటన అనంతరం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి, ఆయన గెలుపుకు కృషి చేసిన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు ప్రజల గెలుపేనని, ప్రజలపై ఆధిపత్యం చలాయిస్తూ, ప్రజలను బానిసలుగా చూసే నాయకులను తరిమికొట్టారని, ఎంపీగా పోటీలో నిలబడాలి అనుకున్న తాను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల పిలుపు మేరకు ఎమ్మెల్యేగా పోటీ చేశానని, కాక వెంకటస్వామి కుటుంబాన్ని చెన్నూరు ప్రజలు ఇంతలా ఆదరించడం సంతోషకరమని, ప్రజల ఆధరణకు, అభిమానానికి కృతజ్ఞుడై ఉంటూ, చెన్నూరు నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు.. బెల్లంపల్లిలో వినోద్ విజయం... బెల్లంపల్లి నియోజకవర్గం నుండి వివేక్ వెంకటస్వామి సోదరుడు గడ్డం వినోద్ తన సమీప ప్రత్యర్థి బిఆర్ఎస్ అభ్యర్థి దుర్గం చిన్నయ్య పై సుమారు 30 వేల మెజార్టీతో విజయం సాధించారు.మంచిర్యాల లో ప్రే%శీ%సాగర్ రావ్ విజయం.... మంచిర్యాల నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి నడిపెల్లి దివాకర్ రావు పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తన ఆధిక్యతను ప్రదర్శిస్తూ, భారీ మెజార్టీతో గెలుపును కైవసం చేసుకున్నారు. దీంతో జిల్లాలోని మూడు నియోజకవర్గాలు కాంగ్రెస్ వశం అయ్యాయి. అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 65 స్థానాలు గెలుపొంది ప్రభుత్వం ఏర్పాటు చేయనుడటంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు అంబరాన్ని అంటాయి..





## కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

మందమర్రి డిసెంబర్ 3: వార్త మిర్రర్ సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో, జిల్లాలో, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి, అధికారంలోకి చేపట్టనుండడంతో ఆదివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్ష్యం వ్యక్తం చేస్తూ సంబరాలు నిర్వహించారు. చెన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తన సమీప ప్రత్యర్థి, బీఆర్ఎస్ పార్టీకి చెందిన బాల్క సుమన్ పై 37,189 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. వివేక్ వెంకటస్వామి ఘన విజయాన్ని స్వాగతిస్తూ నియోజక వర్గంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సంబరాలు నిర్వహించారు. సాయంత్రం పట్టణంలో వివేక్ వెంకటస్వామి తనయుడు గడ్డం వంశీకృష్ణ, కాంగ్రెస్ నేత మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు తనయుడు నల్లాల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాత బస్టాండ్ నుండి మార్కెట్ వరకు భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు

# అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో

# ప్రజాస్వామిక తెలంగాణకు బీజం పడింది

## రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ ఆది నాయకత్వానికి శుభాకాంక్షలు

## దాసు సురేష్ బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు



హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి....ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా పనిచేసే పార్టీలకు ఎప్పటికైనా పరాభవం తప్పదని, అందుకు తెలంగాణ ఎన్నికలే ఒక ఉదాహరణగా బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.. ఎన్నికల ఫలితాలతో ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పు తెలంగాణలో ఒక నూతన అధ్యాయానికి తెరతీసిందని, ప్రజా తెలంగాణ మరియు సామాజిక తెలంగాణ సాధనకుకు బీజం పడినట్టుగా తాము భావిస్తున్నామని దాసు సురేష్ తెలిపారు..నిరంకుశ పాలనను తెలంగాణ ప్రజలు ఎన్నటికీ సహించరనీ, ప్రజా వ్యతిరేక పాలనను అంశాల వారీగా గడచిన తొమ్మిదేళ్లగా అడుగడుగునా తాము నిలదీస్తూ వచ్చామని, భవిష్యత్తులోనూ ప్రజల వెంటే ఉంటామని దాసు సురేష్ తెలిపారు. భవిష్యత్తులో పేదవర్గాలు, అట్టడుగు వర్గాలు అణగారిన వర్గాలు బలహీన వర్గాల ఆకాంక్షలు నెరవేర్చడానికి కాంగ్రెస్ పార్టీ శక్తివంచన లేకుండా కృషిచేయాలని తాము ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు..కేసీఆర్ హయాంలో అణచివేయబడిన బీసీల నాయకత్వాన్ని బలోపేతం చేయడానికి రాబోయే కాలంలో కట్టుదిట్టంగా ప్రణాళికలు రూపొందించనున్నామనీ,అందుకు అవసరమైన కార్యాచరణను సిద్ధం చేసుకొని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల నాయకత్వాన్ని బలోపేతం చేయడానికి ప్రయత్నాలు ముమ్మరం చేస్తామని దాసు సురేష్ మీడియాకు తెలిపారు.. అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ విజయానికి కారకులైన పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రత్యేకంగా అభినందించారు..

## ఇది ప్రజల విజయం, భారీ మెజార్టీ ఇచ్చిన నియోజకవర్గ ప్రజలకు అభినందనలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి



గెలుపుతో కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు మిర్యాలగూడ, డిసెంబర్ :- 3 (వార్త మిర్రర్ మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి 48 వేల 253 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. దీంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నియోజకవర్గ వ్యాప్తంగా ర్యాలీలు బాణ పంచ కాల్చి సంబరాలు చేసుకుంటున్నారు. మిర్యాలగూడ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఎన్నికలలో 2లక్షల 31 వేల 391 ఓట్లు ఉండగా 1,93,185 ఓట్లు పోల్ కాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డికి 1,12,52 ఓట్లు రాగా ఈ నియోజకవర్గ వర్గంలో రెండుసార్లు గెలిచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావుకు 65,239 ఓట్లు సిపిఎం పార్టీ అభ్యర్థి జూలకంటి రంగారెడ్డికి3, 097 ఓట్లు బిజెపి అభ్యర్థి సాదినేని శ్రీనివాస్ కు 2979 ఓట్లు ఇండిపెండెంట్ అభ్యర్థి సయ్యద్ ఫరూక్ కు1 115 ఓట్లు వచ్చాయి. మొదట హెూమ్ ఓట్లు పోస్టల్ బ్యాలెట్లు లెక్కించగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మెజార్టీ రాగా మొదటి రౌండు మాడుగుల పల్లి మండలంలోని పోలింగ్ బూతులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి 2000 మెజార్టీ రాగా రెండవ , మూడవ నాలుగవ రౌండ్ లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 6 వేల మెజార్టీ లో ఉండగా, మిర్యాలగూడ పట్టణం నాల్గవ రౌండ్ నుంచి తొమ్మిదవ రౌండ్ వరకు ప్రతి రౌండ్లో 3 వేలకు పైగా మెజార్టీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి వచ్చింది. పదవ రౌండ్ నుంచి 16 రౌండ్ వరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి 3000 నుంచి 3500 ఓట్లు అధికంగా వచ్చాయి.16 రౌండ్ నుంచి 19 రౌండ్ వరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మూడువేల ఓట్లకు దగ్గరలో మెజార్టీ వచ్చింది. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మ రథం పట్టారు. మిర్యాలగూడ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని చివరి సమయంలో ప్రకటించిన, నియోజకవర్గంలో ఎన్నో సామాజిక కార్యక్రమాలను నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కి ఉన్న ప్రజల ఆదరణతో ఈ భారీ మెజార్టీ వచ్చిందని కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలియజేస్తున్నాయి.



## మానకొండూరు లో మార్పు కోరిన ప్రజలు భారీ మెజారిటీతో గెలుపొందిన కవ్వంపల్లి

### గుగ్గిళ్ల గ్రామాల్లో అంబరాన్నంటిన సంబరాలు

### జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేసిన కాంగ్రెస్ శ్రేణులు

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 3మానకొండూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా డాక్టర్ శ్రీ కవ్వంపల్లి సత్యనారాయణ భారీ మెజారిటీతో గెలుపొందారు.. ఎట్టకేలకు మానకొండూరులో 10 సంవత్సరాల ఫామ్ హౌస్ పాలనను చరమగీతం పాడుతూ మార్పు కోరుతూ కవ్వంపల్లికి పట్టం కట్టారు.అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి జై కాంగ్రెస్ జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు.కాంగ్రెస్ కార్యకర్తలు,మహిళలు కోలాటలతో డ్యాన్స్ లు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు.



## కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 3రాయికల్ మండలంలో కిష్టంపేట్, అల్లిపూర్ గ్రామంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విజయం సాధించిన సందర్భంగా కిష్టంపేట్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శరత్, సోషల్ మీడియా ఇన్చార్జి ముత్యాల శ్యామ్ ఆధ్వర్యంలో ఘనంగా రేవంత్ రెడ్డి విజయోత్సవంగా సంబరాలు జరుపుకోవడం జరిగింది. మిఠాయిలు పంచుకోవడం జరిగింది .ఈ సందర్భంగా శరత్ మాట్లాడుతూ గడీల, దొరల పాలన బద్దలు కొట్టి ప్రజలు కాంగ్రెస్ విజయాన్ని సమకూర్చారని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తుగా పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ గెలుపు సంబరాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 3జగిత్యాల శాసన సభ ఎన్నికల్లో సమీప అభ్యర్థి జీవన్ రెడ్డి పై అత్యధిక మెజార్టీతో ప్రస్తుత ఎమ్మెల్యే సంజయ్ కుమార్ గెలువగారాయికల్ పట్టణంలో బి అర్ ఎస్ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు గాంధీ చౌక్,శివాజీ చౌక్,అంగడి బజార్ లలో , టాపాకులు కాల్చి స్వీట్స్ తినిపించుకున్నారుప్రజా నాయకులైన సంజాయ్ కుమార్ ఎల్లప్పుడు ప్రజల కోసమే పని చేస్తారని అందుకే రెండోసారి ఆయనను ఆశీర్వదించారని ఇది ప్రజా విజయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం చైర్మన్ మోర హోన్మండ్లు వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి,పాక్స్ చైర్మన్ మల్లారెడ్డి, కౌన్సిలర్ శ్రీధర్ రెడ్డి, మ్యకల కాంత రావు,నాయకులు అచ్యుత రావు,ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు



## ప్రజల ఆశీస్సులతో ఆశీర్వాదం సాధించాను హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్

భీమదేవరపల్లి: వార్త మిర్రర్ ప్రతినిధి 3 డిసెంబర్భీమదేవరపల్లి సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పొన్నం ప్రభాకర్ సమీప అభ్యర్థి సతీష్ కుమార్ పై విజయం సాధించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే బాధ్యత తనదే అన్నారు హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చే గారంటీలను కచ్చితంగా అర్హులకు చేరవేస్తానని అన్నారు అధికార దుర్వినియోగం చేయనన్నారు ఇంతటి కీర్తి ఇచ్చిన హుస్నాబాద్ ప్రజలకు తాను ఎప్పుడు రుణపడి ఉంటానని పొన్నం ప్రభాకర్ తమ కార్యకర్తలతో నృత్యాలు చేస్తూ పండుగ వాతావరణం నెలకొల్పారు

## ఎమ్మెల్యే వేముల వీరేశం గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

### గొడుగు అనిల్ నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు



చిట్యాల వార్తా మిర్రర్:నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం నీ అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజానీకానికి అలాగే కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి కి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ గొడుగు అనిల్ కుమార్ నకిరేకల్ నియోజకవర్గ నాయకులు

## విజయం చేకూర్చిన ప్రతి వారికి నమస్సుమాంజలులు

వార్తమిర్రర్,ఇబ్రహీంపట్నం ప్రతినిధి డిసెంబర్ 3 ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలంతా ఏకదాటిన భారీ మెజారిటీని కట్టబెట్టిన అన్ని గ్రామాల ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు నూతనంగా భారీ మెజారిటీతో ఎన్నికైన ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విజయాన్ని భగవంతుడు సృష్టించాడు మంచి వైపే పయనిస్తాడని నానుడి. 2023 శాసనసభ ఎన్నికల్లో భాగంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా (కాదు మంత్రిగా మల్రెడ్డి రంగారెడ్డి) అఖండ మెజారిటీతో గెలుపొందుతారు. ప్రతి రౌండ్లో ఆదిక్యతను పెంచుకుంటూనే తనదైన శైలిలో విజయం దిశగా దూసుకెళ్తూనే చివరి రౌండు వరకు 40,127 ఓట్ల ఆదిక్యంతో తన సమీప ప్రత్యర్థి టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డిపై విజయం సాధించారు. టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డికి 84,320 ఓట్లు లభించగా మల్రెడ్డి రంగారెడ్డికి 1,24,447 భారీ మెజార్టీని కట్టబెట్టారు. కాగా బిఎస్పి పార్టీకి చెందిన గొరిగే మల్లేష్ కు 2556 ఓట్లు, బిజెపి అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ కు 15064 ఓట్లు, సిపిఎం పార్టీ అభ్యర్థి పగడాల యాదయ్యకు 8710 ఓట్లు లభించగా ఇతర అభ్యర్థులకు స్వల్ప ఆదిక్యం లభించింది. ఈ సందర్భంగా ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద ఆర్డిఓ అనంతరెడ్డి చేతుల మీదుగా ఎమ్మెల్యేగా మల్రెడ్డి రంగారెడ్డికి నియామక పత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఏ ఉద్దేశం కోసం సోనియా గాంధీ రాష్ట్రాన్ని ఇచ్చారో ఆ ఉద్దేశాలను, హామీలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం పక్కాగా నెరవేర్చబోతుందని అన్నారు. 10 ఏళ్లుగా అవినీతి పాలనకు వ్యతిరేకంగా ఎన్నికలు జరిగాయని ఎన్నికల్లో ప్రజలు గెలిచారని అవినీతిపరులు ఓడిపోయారని అన్నారు. అధికారంలోకి వచ్చిన తాము రాబోయే రోజుల్లో ప్రజల సంక్షేమం కోసం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల పథకాలను తప్పకుండా అమలు చేయనున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల పక్షాన నిలబడి వారిని గుండెల్లో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పట్ల విముకత పెంచుకున్న నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి అఖండ విజయం సాధించేలా ప్రజలు విజయం కట్టబెట్టారని అన్నారు. విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.



## ఏబీవీపీ 69వ జాతీయ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

దేవరకొండ డిసెంబర్ 03 వార్త మిర్రర్ :అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రోజున దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ గిరిజన బాలుల కళాశాల వసతి గృహం మైదానంలో 69వ జాతీయ మహాసభలు డిసెంబర్ 7 నుండి 10 తేదీలో జరిగే జాతీయ మహాసభల పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యలమల గోపీచంద్ నగర కార్యదర్శి లింగాల రాకేష్ , సోషల్ మీడియా యలమల హేమాసుందర్ పోస్టర్ విడుదల చేసి జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## దేవరకొండ నియోజకవర్గం లో బాలు నాయక్ విజయ భేరి

### బీఆర్ఎస్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడిన నియోజకవర్గ ప్రజలు

### మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ కు కోలుకోని దెబ్బతీసిన కాంగ్రెస్ పార్టీ

### దేవరకొండ నియోజకవర్గం ప్రజలకు ఆజన్మాంతం రుణపడి ఉంటా

### కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

దేవరకొండ డిసెంబర్ 03 వార్తా మిర్రర్:దేవరకొండ నియోజకవర్గం ప్రజలకు రుణపడి ఉంటానని దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించింది. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఏ కోణంలో అవకాశం ఇవ్వకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజల పూర్తిస్థాయి మద్దతు కాంగ్రెస్ పార్టీకి చెప్పకనే తమ ఓటు ద్వారా చెప్పారు. దేవరకొండ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ప్రాబల్యం లేదని వీర్రవీగుతున్న బీఆర్ఎస్ గత పది సంవత్సరాలు ఎమ్మెల్యేగా పనిచేసిన రామావత్ రవీంద్ర కుమార్ దూకుడుకు కళ్లెం వేసిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్. దేవరకొండ నియోజకవర్గం లో ఎస్టీ రిజర్వ్ నియోజకవర్గమైనప్పటికీ గతంలో 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచిన బాలునాయక్ మళ్లి పది సంవత్సరాల తర్వాత దేవరకొండ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీని విజయ పదంలో నడిపించిన దేవరకొండ నియోజకవర్గం ప్రజలకు పాదాభివందనాలు చేస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. దేవరకొండ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన నేనావత్ బాలునాయక్ ఒక లక్ష 11 వేల 344 ఓట్లు రాగా, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రామావత్ రవీంద్ర కుమార్ కు 81 వేల 323 ఓట్లు వచ్చాయి. ఎన్నికల ఫలితాల్లో దాదాపుగా దేవరకొండ నియోజకవర్గం చరిత్రలో 30,021 అఖండ మెజారిటీతో నేనావత్ బాలునాయక్ దేవరకొండ నియోజకవర్గం లో విజయం సాధించారు. ఓటింగ్ కేంద్రాల్లో దేవరకొండ నియోజకవర్గం లో 23 రౌండ్లలో ఏ రౌండ్ లో కూడా బాలు నాయక్ పై మెజార్టీ సాధించని రవీంద్ర కుమార్ ఓటమిని అంగీకరిస్తూ లెక్కింపు కేంద్రం నుంచి నిశ్శబ్దంగా వెళ్లిపోయిన రవీంద్ర కుమార్.ఎన్నికల ఫలితాల అనంతరం దేవరకొండ నియోజకవర్గం లో కార్యకర్తలు ఏర్పాటుచేసిన భారీ ర్యాలీలో ఆయన పాల్గొని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం ప్రజలకు తన ఆజన్మాంతం రుణపడి ఉంటానని తన గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు నాయకునికి ధన్యవాదాలు తెలియజేశారు. దేవరకొండ నియోజకవర్గం లో ప్రతి కార్యకర్తకు కార్యకర్త కుటుంబానికి వెన్నుదన్నుగా ఉంటానని నియోజకవర్గంలో ప్రతి గ్రామం ప్రతి మండలం అభివృద్ధికై కృషి చేస్తానని ఆయన తెలిపారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన తెలియజేశారు. నియోజకవర్గంలోని పట్టుకొమ్మలుగా ఉన్న గ్రామాలకు తండాలకు అభివృద్ధిపై ప్రత్యేక చొరవ తీసుకుంటారని వాటిని అభివృద్ధి పదంలో నడపడం కోసం తన అహర్నిశలు కృషి చేస్తానని ఆయన తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ విజయానికి నియోజకవర్గంలో బాలునాయక్ విజయానికి తోడ్పడిన కార్యకర్తలకు తను ఎల్లవేళలా ఏ ఆపద వచ్చిన దాని ముందు ఉంటానని గతంలో పనిచేసిన మీ బాలు నాయొక్క నియోజకవర్గంలో ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని మీ సేవకుడిగా పనిచేస్తానని ఆయన తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా బాలునాయకులు కాంగ్రెస్ పార్టీని ఆదరించి ఈ అఖండ విజయాన్ని అందించిన దేవరకొండ నియోజకవర్గం ప్రజలకు కాంగ్రెస్ పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు పథకాలు కాంగ్రెస్ పార్టీ గెలుపులో ముఖ్యపాత్ర పోషించయాని అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గం లో రాబోయే రోజులలో దేవరకొండ పట్టణాన్ని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడపడంలో తాను అహర్షలు చేస్తానని తెలియజేశారు.



## విజయం చేకూర్చిన ప్రతి వారికి నమస్సుమాంజలులు

వార్తమిర్రర్,ఇబ్రహీంపట్నం ప్రతినిధి డిసెంబర్ 3ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలంతా ఏకదాటిన భారీ మెజారిటీని కట్టబెట్టిన అన్ని గ్రామాల ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు నూతనంగా భారీ మెజారిటీతో ఎన్నికైన ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విజయాన్ని భగవంతుడు సృష్టించాడు మంచి వైపే పయనిస్తాడని నానుడి. 2023 శాసనసభ ఎన్నికల్లో భాగంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా (కాదు మంత్రిగా మల్రెడ్డి రంగారెడ్డి) అఖండ మెజారిటీతో గెలుపొందుతారు. ప్రతి రౌండ్లో ఆదిక్యతను పెంచుకుంటూనే తనదైన శైలిలో విజయం దిశగా దూసుకెళ్తూనే చివరి రౌండు వరకు 40,127 ఓట్ల ఆదిక్యంతో తన సమీప ప్రత్యర్థి టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డిపై విజయం సాధించారు. టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డికి 84,320 ఓట్లు లభించగా మల్రెడ్డి రంగారెడ్డికి 1,24,447 భారీ మెజార్టీని కట్టబెట్టారు. కాగా బిఎస్పి పార్టీకి చెందిన గొరిగే మల్లేష్ కు 2556 ఓట్లు, బిజెపి అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ కు 15064 ఓట్లు, సిపిఎం పార్టీ అభ్యర్థి పగడాల యాదయ్యకు 8710 ఓట్లు లభించగా ఇతర అభ్యర్థులకు స్వల్ప ఆదిక్యం లభించింది. ఈ సందర్భంగా ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద ఆర్డిఓ అనంతరెడ్డి చేతుల మీదుగా ఎమ్మెల్యేగా మల్రెడ్డి రంగారెడ్డికి నియామక పత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఏ ఉద్దేశం కోసం సోనియా గాంధీ రాష్ట్రాన్ని ఇచ్చారో ఆ ఉద్దేశాలను, హామీలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం పక్కాగా నెరవేర్చబోతుందని అన్నారు. 10 ఏళ్లుగా అవినీతి పాలనకు వ్యతిరేకంగా ఎన్నికలు జరిగాయని ఎన్నికల్లో ప్రజలు గెలిచారని అవినీతిపరులు ఓడిపోయారని అన్నారు. అధికారంలోకి వచ్చిన తాము రాబోయే రోజుల్లో ప్రజల సంక్షేమం కోసం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల పథకాలను తప్పకుండా అమలు చేయనున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల పక్షాన నిలబడి వారిని గుండెల్లో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పట్ల విముకత పెంచుకున్న నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి అఖండ విజయం సాధించేలా ప్రజలు విజయం కట్టబెట్టారని అన్నారు. విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.



## నకిరేకల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ వార్త మిర్రర్:తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం గెలుపొందిన సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుండి ధృవీకరణ పత్రం స్వీకరించడం జరిగింది ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగాయి అని హర్షం చేసిన డాక్టర్ ప్రియాంక అలా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, డిసెంబర్ 03(వార్త మిర్రర్): ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగియడం పట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల హర్షం వ్యక్తం చేశారు. అక్టోబర్ 9వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి నవంబర్ 30వ తేదీన జరిగిన పోలింగ్, డిసెంబర్ 3వ తేదీన జరిగిన కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల నిర్వహణలో జిల్లా ప్రజల సహాయ, సహకారాలు భాగస్వామ్యం మరువలేనిదని ఆమె పేర్కొన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా నిష్పక్షపాతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి ఆమె అభినందనలు తెలియజేశారు. తీవ్రవాద ప్రభావిత ప్రాంతమైన మన జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడం ఎంతో అభినందనీయమని, ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన అధికారులకు, అనధికారులకు, జిల్లా ప్రజలకు, పాత్రికేయులకు జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు.



# బాలు నాయక్ విజయోత్సవ ర్యాలీ నిర్వహించిన సర్పంచ్ సుశీల లక్ష్మణ్ నాయక్

దేవరకొండ డిసెంబర్ 03 వార్త మిర్రర్ : దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ విజయం సాధించడం పట్ల జటావత్ తండా సర్పంచ్ జటావత్ సుశీల లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఆదివారం దేవరకొండలో బాణసంచా కాల్చి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాలు నాయక్ విజయాన్ని ఆపుకునే ఆపే ధైర్యం ఎవరికి లేదని అన్నారు. గడచిన తొమ్మిదిన్నర సంవత్సరాలలో బీబీఆర్ఎస్ పార్టీ ప్రజలను వంచి నియంత్రత్వ పరిపాలన కొనసాగించిందని తెలిపారు ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఆరోగ్యారెంటీల స్కీములను విశ్వసించి బాలు నాయక్కు అత్యధిక మెజార్టీ అందించారని ఆయన తెలిపారు .ఈ కార్యక్రమంలో జటావత్ లక్ష్మీపతి ,సూర్య నాయక్ ,జగ్గు జైపాల్, గోపాల్, శక్రు ,చిన్నా, హరి ,నవీన్ ,బాన్య, జయరాం, సాయి, రామోజీ, బలరాం, నెహ్రూ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ని భారీ మెజార్టీ తో గెలిపించినందుకు కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు

( వార్త మిర్రర్ యాదగిరిగుట్ట డిసెంబర్ 3) ఆలేరు నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య బి ఆర్ ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత పై49636ఓట్ల భారీ మెజార్టీ తో గెలిచారు పార్టీ శ్రేణులు నియోజకవర్గం వ్యాప్తంగా ర్యాలీలు బాణా సంచా కాల్చి సంబరాలు చేసుకుంటున్నారు యాదగిరిగుట్ట లో కాంగ్రెస్ కార్యకర్తలు శ్రీ లక్ష్మినరసింహ స్వామి వారి పాదాల ద్వారం నుండి ర్యాలీ నిర్వహించడం జరింగింది ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ శ్రేణులు అందరు పాల్గొన్నారు





# జయహెూ సీతక్క. ప్రజల నమ్మకం గెలిచింది

## ములుగులో ఘన విజయం 33700 మెజారిటీ.

## నీరాజనాలు పలికిన నియోజక వర్గ ప్రజలు

వార్త మిర్రర్ ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 03తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యేగా సిట్టింగ్ అభ్యర్థి ధనసరి అనసూయ (సీతక్క) విజయం సాధించారు. ఆదివారం జరిగిన కౌంటింగ్లో టిఆర్ఎస్ అభ్యర్థి ములుగు జడ్పీ చైర్పర్సన్ బడే నాగజ్యోతి పై 33 వేల 700 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. మొత్తం 1,87,597 పోస్టల్ బ్యాలెట్ తో కలిపి ఓట్లు పోలవ్వగా 22 రౌండ్ల లెక్కింపును ఎన్నికల అధికారులు చేపట్టారు. ఎమ్మెల్యే సీతక్క గెలుపుతో కాంగ్రెస్ శ్రేణుల్లో సంబరాలు అంబరాన్ని అంటాయి. బాణా సంచాలు పేల్చితూ స్వీట్లు పంపిణీ చేశారు. తన గెలుపుకు కృషి చేసిన నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు, నాయకులకు ఎమ్మెల్యే సీతక్క కృతజ్ఞతలు తెలిపారు. పది సంవత్సరాలుగా నియోజకవర్గం లో సీతక్క చేసిన సేవలను మర్చిపోకుండా ములుగు నియోజకవర్గ ప్రజలు సీతక్కను భారీ మెజారిటీతో గెలిపించారు. ప్రత్యర్థి పార్టీ అభ్యర్థులపై భారీ మెజార్టీతో సీతక్క గెలవడం జరిగింది. ములుగు నియోజకవర్గ ప్రజలు సీతక్క గెలిచినందుకు టపాసులు కాల్చుతో సంబరాలు వ్యక్తం చేశారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు ర్యాలీగా ములుగు చౌరస్తాలో విజయోత్సవ సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ నాపై ఎన్ని కుట్రలు పన్నినా, ఎంతమంది బినామీలు వచ్చి ప్రజలను మభ్య పెట్టినా ములుగు నియోజక వర్గ ప్రజలు నాపై నమ్మకంతో నన్ను భారీ మెజార్టీ తో గెలిపించడం జరిగిందన్నారు.రాబోయే రోజుల్లో సీతక్కకు మంత్రి పదవి వచ్చే అవకాశాలు ఉన్నాయని నియోజకవర్గ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ములుగు నియోజకవర్గంలో మొత్తం ఓటింగ్ అయినది 1,87,597 పోలింగ్ ఇందులో బిజెపి అభ్యర్థికి 5388, టిఆర్ఎస్ అభ్యర్థికి 28,567 పోలింగ్ నమోదు గాక ఇతరులకు ఎక్కువ మెజార్టీ ఓట్లు పడక పోవడంతో ములుగు నియోజక వర్గంలో సీతక్క ఘనవిజయం సాధించడం జరిగింది. భారీ మెజారిటీతో గెలిపించినందుకు రైతులకు మహిళలకు యువతకు ప్రజలందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి అంకిత్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్కకు ఫాం 22 గెలుపు ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.

# అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

రామగిరి డిసెంబర్ 03 :- తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడనున్న తొలి కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని ఏఐసీసీ కార్యదర్శి, ఎన్నికల మేనిఫెస్టో కమిటీ చైర్మన్, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. మంథని నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన ఆయన తన ప్రత్యర్థి టిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు పై భారీ మెజారిటీతో విజయం సాధించి ఎన్నిక ధ్రువీకరణ పత్రం తీసుకున్న తర్వాత రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక అరాచకాలు, అక్రమాలకు పాల్పడిందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ తోనే ప్రజా సంక్షేమం, సమస్యల పరిష్కారమవుతారని భావించిన ప్రజలు రాష్ట్రంలో కాంగ్రెస్ ను గెలిపించాలని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టిన రాష్ట్ర ప్రజలకు, ఎమ్మెల్యేగా గెలిపించి మరోసారి అవకాశం కల్పించిన మంథని ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలతో పాటు అభివృద్ధి, సంక్షేమం, సమన్యాయం, శాంతి భద్రతల పరిరక్షణ పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తామని ఆయన వివరించారు. మంథనిలో గత పది సంవత్సరాల నుండి. గుండాయిజం రౌడీయిజం పెట్రేగిపోయి మర్డర్ల నిలయంగా మారిందని ఆయన విస్మయం వ్యక్తం చేశారు. ఇతర పార్టీలగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు వ్యవహరించవద్దని ఆయన సూచించారు. మంథనిలో అరాచకాలను అడ్డుకొని ప్రశాంత వాతావరణం నెలకొల్పి ప్రజలు శాంతియుతంగా ఉండేలా సంబధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మంథని ప్రాంతంతో పాటు



ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ప్రధాన సమస్యలైన ధరణి, సాగునీరు, రోడ్లు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# గోల్డ్ రష్



## ఒక్కరోజే రూ.810 ఎగిసిన బంగారం ధర

## హైదరాబాద్‌లో తులం రూ.63,760

## వెయ్యి పుంజుకొని కిలో రూ.83,500కు వెండి రేటు

హైదరాబాద్, డిసెంబర్ 2: పుత్తడి ధరలు రికార్డుల్లో పరుగులు పెడుతున్నాయి. ఇప్పటికే ఆల్‌టైమ్ హైకి చేరుకున్న రేట్లు.. రోజుకో సరికొత్త స్థాయిని అందుకుంటూ దూసుకుపోతున్నాయి. ఈ క్రమంలో శనివారం హైదరాబాద్‌లో తులం మరో రూ.810 ఎగబాకింది. దీంతో మునుపెన్నడూ లేనివిధంగా 24 క్యారెట్ బంగారం 10 గ్రాములు రూ.63,760ని తాకింది. నగల తయారీకి వాడే 22 క్యారెట్ పసిడి సైతం రూ.750 ఎగిసి రూ.58,450ను చేరింది. ఇక ఢిల్లీలోనూ రూ.810 పుంజుకొని రూ.63,910 వద్ద 24 క్యారెట్ గోల్డ్ రేటు నిలిచింది. అలాగే 22 క్యారెట్ 10 గ్రాములు రూ.750 పెరిగి రూ.58,600గా నమోదైంది.

**క్రమేణా పెరుగుతూ..**

బంగారం ధరలు క్రమేణా పెరుగుతున్నాయి. గత 10 రోజుల్లో 24 క్యారెట్ తులం రూ.1,570, 22 క్యారెట్ రూ.1,315 మేర ఎగిశాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా చారిత్రక గరిష్ఠాన్ని చేరుకున్నాయి. పండుగ సీజన్, పెండ్లిళ్ల సీజన్ కావడంతో మార్కెట్‌లో పుత్తడి విక్రయాలు భారీ ఎత్తున జరుగుతున్నాయని వ్యాపారులు పేర్కొంటున్నారు. ఇక గత ఏడాదితో పోల్చితే ఈ సంవత్సరం ధనత్రయోదశికి బంగారం అమ్మకాలు పెరిగిన విషయం తెలిసిందే. కడ్డీలు, నాణేలు, నగల కొనుగోళ్లకు అన్ని వర్గాలవారు ఆసక్తి కనబర్చారు. 24 క్యారెట్‌తోపాటు 22, 18 క్యారెట్ గోల్డ్‌కూ ఆదరణ కనిపించడం విశేషం.

**వెండి రేట్లూ రయ్.. రయ్**

బంగారం ధరలతోపాటు వెండి ధరలూ పెరుగుతున్నాయి. శనివారం కిలో వెండి ధర హైదరాబాద్‌లో ఏకంగా రూ.1,000 ఎగిసి రూ.83,500లను తాకింది. గత 10 రోజుల్లో రూ.4,500 పెరగడం గమనార్హం. ఢిల్లీలోనూ రూ.1,000 పుంజుకొని రూ.80,500 వద్ద స్థిరపడింది. సాధారణ కొనుగోలుదారులతోపాటు పరిశ్రమల నుంచీ డిమాండ్ ఉండటంతో ధరలు పెరుగుతున్నాయని వ్యాపార విశ్లేషకులు తాజా ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నారు.

**అంతర్జాతీయ మార్కెట్‌లో..**

అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్ గోల్డ్ ధర 2,050 డాలర్లను సమీపించింది. సిల్వర్ 25 డాలర్లు దాటింది. ఫారెక్స్ మార్కెట్‌లో డాలర్ మారకం విలువ, వడ్డీరేట్లపై ఫెడరల్ రిజర్వ్ వైఖరి ఇన్వెస్టర్లను అమితంగా ప్రభావితం చేస్తున్నట్టు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పరిస్థితులు ఇలాగే ఉంటే గోల్డ్ రేట్లు ఇంకా పెరిగే వీలుందని అంచనా వేస్తున్నారు.

# రూపాయి క్షీణత

## రెండ్రోజుల్లో 37 పైసలు తగ్గిన విలువ

**ప్రపంచ మార్కెట్లో డాలరు బలపడటం, దేశీ ఈక్విటీ మార్కెట్ వరుస క్షీణతను చవిచూడటం తదితర అంశాలతో రూపాయి విలువ హఠాత్తుగా పతనమవుతున్నది. గురువారం ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్సేంజ్ (ఫారెక్స్) మార్కెట్లో డాలరు మారకంలో రూపాయి విలువ 25 పైసలు కోల్పోయి 82.62 వద్ద ముగిసింది.**






ముంబై, మే 18: ప్రపంచ మార్కెట్లో డాలరు బలపడటం, దేశీ ఈక్విటీ మార్కెట్ వరుస క్షీణతను చవిచూడటం తదితర అంశాలతో రూపాయి విలువ హఠాత్తుగా పతనమవుతున్నది. గురువారం ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్సేంజ్ (ఫారెక్స్) మార్కెట్లో డాలరు మారకంలో రూపాయి విలువ 25 పైసలు కోల్పోయి 82.62 వద్ద ముగిసింది. ఇది ఇంట్రాడేలో 82.66 స్థాయిని తాకింది. క్రితం రోజు 12 పైసల మేర నష్టాన్ని చవిచూడటంతో వరుసగా రెండ్రోజుల్లో 34 పైసలు తగ్గినట్టయ్యింది. రెండు వారాల క్రితం 81.75 స్థాయివరకూ బలపడిన తర్వాత రూపాయి క్రమేపీ క్షీణిస్తున్నది. ఇదే సమయంలో అంతర్జాతీయ మార్కెట్లో డాలర్ ఇండెక్స్ 100.50 స్థాయి నుంచి క్రమేపీ పెరుగుతూ గురువారం 103 స్థాయికి చేరింది. అమెరికా ప్రభుత్వం రుణ పరిమితిని పెంచి, చెల్లింపుల డిఫాల్ట్‌ను నివారించేందుకు రిపబ్లికన్లతో డీల్ కుదిర్చేందుకు జరుగుతున్న చర్చల పట్ల ఆశాభావంతో డాలరు పెరుగుతున్నదని ఫారెక్స్ డీలర్లు చెప్పారు. డాలర్ ఇండెక్స్ ఏడు వారాల గరిష్ఠానికి చేరిందని బీఎన్‌పీ పారిబా రీసెర్చ్ అనలిస్ట్ అనూజ్ చౌదరి తెలిపారు. అలాగే బీఎస్‌ఈ సెన్సెక్స్ గురువారం 129 పాయింట్లు నష్టపోగా, ఇది మూడు రోజులపాటు వరుస క్షీణతను చవిచూసింది. ఈ నేపథ్యంలో వచ్చే కొద్దిరోజులపాటు రూపాయి ప్రతికూలంగానే ట్రేడవుతుందని, కనిష్ఠస్థాయిల్లో దేశీయ కరెన్సీకి మద్దతు లభించవచ్చని అనూజ్ అంచనా వేశారు.

# మీరు డెబిట్ లేదా క్రెడిట్ కార్డు వాడుతున్నారా?..

ఆర్థిక సంబంధ విషయాలు నూతన నిబంధనలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు మారుతూ ఉంటాయి. కాబట్టి వినియోగదారులు అలర్ట్‌గా ఉండి మార్పులపై అవగాహన పెంచుకోవడం ఎంతో ముఖ్యం. అలాంటి మార్పు ఒకటి అక్టోబర్ 1 అమల్లోకి రాబోతుంది. ఆ మార్పు ఏంటి, వినియోగదార్లను ఎలా ప్రభావితం చేయబోతోందో మీరూ ఓ లుక్కేయండి..

డెబిట్, క్రెడిట్ కార్డులకు సంబంధించి అక్టోబర్ 1, 2022 నుంచి కీలకమైన మార్పు అమల్లోకి రాబోతోంది. ఆర్బీఐ ప్రవేశపెట్టిన ఈ నిబంధన ప్రకారం.. డెబిట్, క్రెడిట్ కార్డుల ఆన్‌లైన్ చెల్లింపులకు సంబంధి రూల్ మారబోతోంది. ఆర్బీఐ ప్రతిపాదిత సీవోఎఫ్(కార్డ్-ఆన్-ఫైల్) టోకెనైజేషన్ విధానం అమల్లోకి రానుంది. టోకెనైజేషన్ విధానం డెబిట్ లేదా క్రెడిట్ కార్డుదారుల చెల్లింపులను మరింత భద్రంగా, సులభతరంగా మార్చనుంది. వాస్తవానికి జులై 1 నుంచే టోకెనైజేషన్ విధానం అమల్లోకి రావాల్సి ఉంది. కానీ విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకుని గడువును సెప్టెంబర్ 30 వరకు ఆర్బీఐ పొడిగించింది. కాగా ఇప్పటివరకు 19.5 కోట్ల టోకెన్లు జారీ అయినట్టు ఆర్బీఐ తెలిపింది.

**ఫీజులు చెల్లించక్కర్లేదు..:** కార్డు వివరాలతో ప్రత్యమ్నాయంగా రూపొందించే డిజిటల్ కోడ్‌నే 'టోకెన్' అంటారు. కార్డు, టోకెన్ జారీ చేసే సంస్థ(టోకెన్ రిక్వెస్టర్), డివైజ్‌లకు ఉమ్మడిగా ఒకే టోకెన్ ఉంటుంది. టోకెన్ రిక్వెస్టర్ అందుబాటులోకి తీసుకొచ్చే యాప్ ద్వారా టోకెనైజేషన్ కోసం కస్టమర్లు దరఖాస్తు చేసుకోవచ్చని ఆర్బీఐ ఇదివరకే స్పష్టం చేసింది. ఈ రిక్వెస్ట్‌ని కార్డ్ నెట్‌వర్క్‌కు పంపిస్తారు.



ఇందుకుగానూ కార్డ్‌హోల్డర్ ఎలాంటి ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదని ఆర్బీఐ తెలిపింది. తద్వారా వేర్వేరు కంపెనీల ప్లాట్‌ఫామ్స్‌పై ఇప్పటివరకు కార్డ్ వివరాలు మాత్రమే సేవ్ అవ్వగా.. ఇకపై టోకెన్ వివరాలు మాత్రమే సేవ్ చేసుకునే అవకాశం ఉంటుంది. టోకెనైజేషన్ విధానంలో ఒక కస్టమర్ ఒక చెల్లింపునకు సంబంధించి తన కార్డులను రిజిస్టర్ లేదా డీరిజిస్టర్ చేసుకోవడం అతడి ఇష్టంపై ఆధారపడి ఉంటుంది. అయితే టోకెనైజేషన్ తప్పనిసరి కాదు. కార్డు వివరాల టోకనైజేషన్ వద్దనుకున్న పక్షంలో కస్టమరు ఆన్‌లైన్‌లో చెల్లింపులు జరిపే ప్రతిసారి తన కార్డుకు సంబంధించిన పూర్తి వివరాలు (పేరు, కార్డు నంబరు, వాలిడిటీ, సీవీవీ) ఎంటర్ చేయాల్సి ఉంటుంది.

**సురక్షిత చెల్లింపులు..:** డెబిట్ లేదా క్రెడిట్ కార్డు వివరాలతో ప్రత్యమ్నాయంగా రూపొందించే కోడ్‌నే 'టోకెన్' అంటారు. డెబిట్, క్రెడిట్ కార్డు నంబర్లు డిజిటల్‌గా మారిపోతాయి. ఈ వివరాలను తస్కరించడం సాధ్యపడదు. కార్డు డేటా సురక్షితంగా నిక్షిప్తమై ఉంటుంది. కార్డు, టోకెన్ జారీ చేసే సంస్థ(టోకెన్ రిక్వెస్టర్), డివైజ్‌లకు ఉమ్మడిగా ఒకే టోకెన్ ఉంటుంది. కొత్త నిబంధన అమలుతో మర్చంట్లు కస్టమర్ల కార్డు వివరాలను తమ సర్వర్ల నుంచి తొలిగించాల్సి ఉంటుంది. వాటి స్థానంలో ఎన్‌క్రిప్టెడ్ టోకెన్ రూపంలో మాత్రమే ఆ వివరాలు భద్రపరుచుకునే వీలుంటుంది. ఆన్‌లైన్‌లో చెల్లింపులు జరిపే వినియోగదారులు తరచుగా ఉపయోగించే ఈ-కామర్స్ సైట్లు, ఫుడ్ డెలివరీ యాప్‌లలో తమ కార్డు వివరాలు స్టోర్ చేస్తుంటారు. తద్వారా ఆ వైబ్‌సైట్ లేదా కంపెనీ సర్వర్‌లో కస్టమర్ కార్డు వివరాలు నిక్షిప్తమై ఉంటాయి. ఒకవేళ ఆ సర్వర్ హ్యాకింగ్‌కు గురైతే ఆ కార్డు వివరాలు సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం పొంచివుంది. టోకనైజ్డ్ సర్వీసుల ద్వారా ఈ తరహా ముప్పును తప్పించుకునే వీలుంటుంది. ఎందుకంటే, కార్డు జారీ చేసిన కంపెనీ మాత్రమే టోకెన్‌ను డీక్రిప్ట్ చేయగలదు. ఈ విధానంలో ముందుగా కస్టమరు కార్డు వివరాల టోకెన్‌ను క్రియేట్ చేసుకోవాల్సి ఉంటుంది. వినియోగదారుడి కార్డు, టోకెన్ కోసం అభ్యర్థించిన సంస్థ, డివైజ్(కార్డు ఉపయోగించిన డివైజ్) ఆధారంగా కార్డు కంపెనీ కొత్త టోకెన్‌ను జారీ చేస్తుంది. ఈ టోకెన్‌లోనే కార్డు వివరాలు ఎన్‌క్రిప్ట్ చేసి ఉంటాయి. కాబట్టి కస్టమర్లు ఒక టోకెన్‌తో ఈ-కామర్స్ సైట్, ఫుడ్ డెలివరీ యాప్ లాంటి ఒక ప్లాట్‌ఫామ్స్‌పై పలుమార్లు చెల్లింపులు జరిపే వీలుంటుంది.

# రాజస్థాన్ సీఎం పీఠం ఎవరిది?

# జైపూర్ కీ బేటీ బాలక్‌నాథ్





రాజస్థాన్‌లో భారతీయ జనతా పార్టీ రాజస్థాన్‌ను కాంగ్రెస్ నుండి కైవసం చేసుకునేందుకు సిద్ధంగా ఉంది. తాజా గణాంకాల ప్రకారం, బీజేపీ 17 స్థానాల్లో విజయం సాధించి, 98 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. కాంగ్రెస్ ఇప్పటి వరకు ఐదు స్థానాల్లో విజయం సాధించి 64 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఇక్కడ ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే మేజిక్ ఫిగర్ ఒక పార్టీకి 101 స్థానాలు కావాల్సి ఉంది. అయితే రాజస్థాన్‌లో బీజేపీ తదుపరి ముఖ్యమంత్రిగా ఎవరిని ఎన్నుకుంటుంది అనేది పెద్ద చర్చనీయాంశంగా మారింది.

**ఈ నేపథ్యంలో సీఎం రేసులో ఉన్న పేర్లు**

వసుంధర రాజే: రాజస్థాన్ తొలి మహిళా ముఖ్యమంత్రి ,ఐదుసార్లు ఎంపీగా ఎన్నికైన రాజే ప్రస్తుతం బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా పనిచేస్తున్నారు. 2003 నుండి రాజస్థాన్‌లోని ఝల్రాపటన్ సీటును నిలబెట్టు కుంటూ వస్తున్నారు. 2018 ఎన్నికలలో బీజేపీ ఓటమి తర్వాత, రాజే పార్టీ సమావేశాలు, కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. కానీ ప్రస్తుత ఎన్నికల్లో ఆమెను ముఖ్యమంత్రి అభ్యర్థిగా నిలబెట్టాలని రాజే మద్దతుదారులు పిలుపునిచ్చినప్పటికీ,బీజేపీ అ గ్ర నాయకత్వం పెద్దగా ఆసక్తి కనబర్చలేదు. గజేంద్ర సింగ్ షెకావత్: 56 ఏళ్ల కేంద్ర మంత్రి , బీజేపీకి చెందిన ప్రముఖ రాజ్‌పుత్ నాయకుడు గజేంద్ర సింగ్ షెకావత్ సీఎం రేసులో ఉన్న మరో కీలక అభ్యర్థి. రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాత్ కుమారుడు వైభవ్‌ను ఓడించి జోధ్‌పూర్ నుండి 2019 లోక్‌సభ ఎన్నికలలో విజయం సాధించడంతో అతని ప్రాముఖ్యత పెరిగింది. అర్జున్ రామ్ మేఘ్వాల్: రాజస్థాన్ ముఖ్యమంత్రి స్థానానికి కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ మరో ముఖ్యమైన పోటీదారు అని చెప్పొచ్చు. ప్రధానమంత్రి మోడీతో బలమైన బంధంతో, మూడుసార్లు పార్లమెంటేరియన్ అయిన మేఘవాల్ రాజస్థాన్‌లోని దళిత ముఖాలలో ఒకరిగా కనిపిస్తారు.

దియా కుమారి: 'జైపూర్ కి బేటీ' దియా కుమారి కూడా ముఖ్యమంత్రి పదవికి సంబంధించిన రేసులో ప్రధానంగా వినిపిస్తున్న పేరు. జైపూర్ రాజకుటుంబంలో యువరాణిగా జన్మించిన దియా, సెప్టెంబరు 10, 2013న అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న ప్రధాని మోదీ, హోం మంత్రి రాజ్‌నాథ్ సింగ్ , వసుంధర రాజే సమక్షంలో బీజేపీలో చేరారు. ఆ తర్వాత రాష్ట్ర, లోక్‌సభ ఎన్నికల్లోనూ ఆమె విజయకేతనం ఎగురవేశారు.

**బాలక్‌నాథ్ యోగి:** రోహ్‌తక్‌లోని బాబా మస్త్‌నాథ్ మఠానికి చెందిన మహంత్ బాబా బాలక్‌నాథ్, తిజారా అసెంబ్లీ స్థానం నుంచి గెలుపొందారు. ఆయన దాదాపు 10707 ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి ఇమ్రాన్ ఖాన్‌పై విజయం సాధించారు. బాబా బాలక్‌నాథ్‌ను రాజస్థాన్ ముఖ్యమంత్రిని చేయాలని సాధువులు డిమాండ్ చేశారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మాదిరిగానే, బాలక్‌నాథ్ నాథ్ కమ్యూనిటీకి చెందినవాడు.అల్వార్‌లో పాపులర్ అయిన నేత. 6 ఏళ్ల వయసులోనే సన్యాసం స్వీకరించిన వ్యక్తి. తన సేవ ద్వారా సమాజానికి తోడ్పడాలనే తన జీవితకాల ఆకాంక్షను బాలక్‌నాథ్ చాలా సార్లు ప్రకటించారు.

**సతీష్ పూనియా:** అయితే అంబర్ నియోజకవర్గం నుంచిపోటీచేసిన సతీష్ పూనియా కాంగ్రెస్ అభ్యర్థి ప్రశాంత్ శర్మ చేతిలో ఓడిపోయారు. దీంతో ఈయన సీఎం రేసు నుంచి తప్పుకున్నట్టే.

**తాజా ఫలితాలు**

తాజా ఈసీ సమాచారం ప్రకారం బీజేపీ 71 స్థానాల్లో విజయం సాధించగా, 44 చోట్ల ఆధిక్యంలోఉంది. అలాప కాంగ్రెస్ 39 స్థానాల్లో విజయం సాధించగా 30 చోట్ల ఆధిక్యంలో ఉంది. అలాగే భారత ఆదివాసీ పార్టీ 2 స్థానాల్లో గెలుపొందగా, 3 చోట్ల ఆధిక్యంలో ఉంది. బీఎస్పీ ఒక చోట విజయం సాధించగా, మరో స్థానంలో లీడింగ్‌లో ఉంది.

## బీజేపీ కార్యకర్తల సంబరాలు


**భోపాల్:** మధ్యప్రదేశ్‌లో భారతీయ జనతా పార్టీ పైచేయి సాధించి మెజారిటీ మార్కును సునాయాసంగా అధిగమించి భారీ మెజారిటీతో రాష్ట్రంలో అధికారాన్ని నిలబెట్టుకోవడంతో సంబరాలు మిన్నంటాయి. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆదివారం భోపాల్‌లోని తన నివాసంలో సంతోషంగా కనిపించారు. తన కుటుంబంతో కలిసి విజయ సంకేతాన్ని చూపుతూ కార్యకర్తలకు అభివాదం చేశారు. మధ్యప్రదేశ్ ఎన్నికల్లో బీజేపీ మెజారిటీ మార్కును దాటడంతో బీజేపీ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. బాణాసంచా కాల్చారు. స్వీట్లు పంచకుని సందడి చేశారు. చౌహాన్ తన కుటుంబంతో సహా భోపాల్‌లో పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులను పలకరించారు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు వీడీ శర్మ, కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ఒకరికొకరు స్వీట్లు పంచుకున్నారు. ఈ సంబరాల్లో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కూడా పాల్గొన్నారు. ఎన్నికల సంఘం తాజాగా విడుదల చేసిన గణాంకాల ప్రకారం మధ్యప్రదేశ్‌లోని 230 స్థానాల్లో బీజేపీ 161 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా, కాంగ్రెస్ 66 స్థానాల్లో ముందంజలో ఉంది.

# ఇది మోదీ సునామీ: సీఎం రేసులో బీజేపీ రేసు గుర్రాలు



రాజస్థాన్‌లో బీజేపీ ఆధిక్యం అప్రతి హతంగా కొనసాగు తోంది. కీలక నేతలు భారీ మెజారిటీతో విజయం సాధించి గెలుపు గుర్రాలు నిలిచారు. ముఖ్యంగా బీజేపీ నేత, మాజీ ముఖ్యమంత్రి వసుంధర రాజే ఝల్రాపటన్ అసెంబ్లీ స్థానంలో భారీ మెజారిటీతో గెలుపొందారు. కాంగ్రెస్ అభ్యర్థి కంటే 53,193 ఓట్ల ఆధిక్యంతో ఆమె విజయం సాధించారు. దీంతో ఆమె మళ్లీ రాజస్థాన్ ముఖ్యమంత్రి కుర్చీని అధిరోహించాలని ఆమె మద్దతుదారులు కోరుకుంటున్నారు. మరోవైపు బీజేపీ ఎంపీ దియా కుమారి విద్యాధర్ నగర్‌లో 71,368 ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి సీతారాం అగర్వాల్‌పై విజయం సాధించారు. రాజకుటుంబానికి చెందిన కుమారికూడా సీఎం రేసులో ఉన్న సంగతి తెలిసిందే. తన విజయం సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆమె దేశవ్యాప్తంగా మోదీ సునామీ వస్తోందని వ్యాఖ్యానించారు. ఈ గెలుపు ప్రధాని మోదీ, అమిత్ షా జీ, జేపీ నడ్డా జీ, రాష్ట్ర నాయకులు పార్టీ కార్యకర్తలకే చెందుతుంతన్నారు. రాజస్థాన్‌తో పాటు ఎంపీ ,ఛత్తీస్‌గఢ్‌లో కూడా మోదీజీ మ్యాజిక్ పనిచేసింది, రాష్ట్రంలో సుపరిపాలన, అభివృద్ధిని అందిస్తాం.. ఇప్పుడు రాష్ట్రంలో శాంతిభద్రతలు కనిపిస్తున్నాయి.. ఇక సీఎం ఎవరనేది పార్టీ అగ్రనాయకత్వం నిర్ణయిస్తుందని దియా వ్యాఖ్యానించారు. మాజీ కేంద్ర మంత్రి రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్ జోత్వారా నియోజకవర్గం నుంచి గెలుపొందారు. కాంగ్రెస్ అభ్యర్థి అభిషేక్ చౌదరిపై ఆయన సునాయాసంగా విజయాన్ని నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ, బీజేపీ శ్రేణులకు, జోత్వారా ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. తాము చెప్పేది చేసే పార్టీకి చెందిన వారమని ప్రజలకు తెలుసని వ్యాఖ్యానించారు.

# ఆ శాపమే కాంగ్రెస్‌ను ముంచేసింది: కాంగ్రెస్ ఎంపీ సంచలన వ్యాఖ్యలు



ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ ఎన్నికల ఫలితాల తొలి ట్రెండ్ ప్రకారం బీజేపీ ఆధిక్యం కొనసాగుతోంది. మూడు రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్ వెనుకంజ వేస్తున్న నేపథ్యంలో ఆ పార్టీ ఎంపీ, ప్రియాంక గాంధీ వాద్రా రాజకీయ సలహాదారు ఆచార్య ప్రమోద్ కృష్ణం కీలక వ్యాఖ్యలు చేశారు. సనాతన్ (ధర్మం)ని వ్యతిరేకించడమే కాంగ్రెస్ పార్టీని ముంచేసిందన్నారు. గతంలో మహాత్మా గాంధీ బోధనలకు కట్టుబడి ఉన్న కాంగ్రెస్ పార్టీని కార్ల్ మార్క్స్ సిద్ధాంతానికి మద్దతివ్వడం, సనాతన ధర్మాన్ని వ్యతిరేకించడమే శాపమంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది కాంగ్రెస్ పార్టీ ఓటమి కాదు. కూల్చివేస్తామని ప్రకటించిన వారికి (కమ్యూనిస్టులు) కాంగ్రెస్ మద్దతిస్తోంది. సెక్యులరిస్ట్ మహాత్మా గాంధీని అనుకరించే కాంగ్రెస్ పార్టీ, సనాతన్ (ధర్మం)ని వ్యతిరేకించడం శాపం అని పేర్కొన్నారు. హిందూ వ్యతిరేక మనస్తత్వం ఫలితమే ఇదని ప్రమోద్ కృష్ణ పేర్కొన్నారు. కాంగ్రెస్ మతాన్ని అగౌరవపరిచింది. సనాతన్ శాపం కారణంగా తాము ఓడిపోయాం అంటూ ట్వీట్‌లో ఇదే అభిప్రాయాన్ని ప్రకటించారు. భావాన్ని తెలియజేశాడు. రాజస్థాన్‌అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి మెజారిటీ మార్క్ దాటేసిన బీజేపీ ప్రభుత్వ ఏర్పాటు ఖాయమంటూ బీజేపీ సంబరాలు చేసుకుటోంది. దీంతో దశాబ్దాలుగా కొసాగుతున్న ట్రెండ్ ఈసారి కూడా రిపీట్ అయ్యింది. ఇప్పటిదాకా అధికారంలో ఉన్న కాంగ్రెస్‌ను కాదని బీజేపీకి ప్రజలు కట్టినట్టు కనిపిస్తోంది. 2018లో రాష్ట్రంలో కాంగ్రెస్ భారీ మెజారిటీతో విజయం సాధించి వసుంధర రాజే ప్రభుత్వాన్ని ప్రతిపక్షంలోకి నెట్టింది. అశోక్ గెహ్లాత్ సీఎంగా ప్రభుత్వం ఏర్పాటైన సంగతి తెలిసిందే. ఇపుడు కాంగ్రెస్‌ను ఓడించి, అధికారాన్ని తిరిగి చేజిక్కించు కోవాలని బీజేపీ చూస్తోంది.

**వసుంధరా రాజే, దియా కుమారి భారీ విజయం**

బీజేపీ నేత, మాజీ ముఖ్యమంత్రి వసుంధర రాజే ఝల్రాపటన్ అసెంబ్లీ స్థానంలో భారీ మెజారిటీతో గెలుపొందారు. కాంగ్రెస్ అభ్యర్థి కంటే 53,193 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. దీంతో తమ నేతమళ్లీ రాజస్థాన్ ముఖ్యమంత్రి కుర్చీని అధిరోహించాలని ఆమె విధేయులు కోరుకుంటున్నారు. బీజేపీ ఎంపీ దియా కుమారి విద్యాధర్ నగర్‌లో 71,368 ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి సీతారాం అగర్వాల్‌పై విజయం సాధించారు. రాజకుటుం బానికి చెందిన కుమారికూడా సీఎం రేసులో ఉన్న సంగతి తెలిసిందే. తన విజయం సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆమె దేశవ్యాప్తంగా మోదీ సునామీ వస్తోందని వ్యాఖ్యానించారు.

## తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు: ప్రధాని మోదీ




**హైదరాబాద్:** బీజేపీకి మద్దతు తెలిపిన తెలంగాణ ప్రజలకు ప్రధాని మోదీ ధన్యవాదాలు తెలిపారు. ఈ అనుబంధం నిరంతరం పెరుగుతూ ఉంటుందని ఆశించారు. తెలంగాణ ప్రజలతో తమ అనుబంధం విడదీయరానిదని తెలిపారు. ప్రజల కోసం నిరంతరం పాటుపడతామని స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో శ్రమించిన ప్రతి బీజేపీ కార్యకర్తకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు తెలంగాణ ఎన్నికల ఫలితాలపై ప్రధాని నరేంద్ర మోదీ ట్వీట్ చేశారు. తెలంగాణలో నేడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి. కాంగ్రెస్ విజయభేరి మోగించింది. బీజేపీ కూడా 8 స్థానాలను కైవసం చేసుకుంది. అటు.. అధికార బీఆర్ఎస్ పార్టీ 31 స్థానాల్లో విజయం సాధించింది. మరో 8 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది.

## డిసెంబర్ 6న ఇండియా కూటమి కీలక భేటీ



**ఢిల్లీ:** రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌తో సహా మూడు రాష్ట్రాల్లో బీజేపీ ఆధిక్యంలో ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ కీలక నిర్ణయం తీసుకుంది. డిసెంబర్ 6న ఇండియా కూటమి భాగస్వాములతో అత్యవసరంగా సమావేశాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చింది. ద్రవిడ మున్నేట్ర కజగం తృణమూల్ కాంగ్రెస్‌తో సహా కూటమి భాగస్వాములకు కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే సమాచారాన్ని అందజేశారు. ప్రస్తుతం ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ వంటి పెద్ద రాష్ట్రాల్లో బీజేపీ ఘనవిజయం దిశగా అడుగులు వేయడంతో ఇండియా కూటమి తదుపరి కార్యాచరణను ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాల గురించి చర్చించనున్నట్లు సమాచారం. దేశంలో బీజేపీని ఓడించడమే ధ్యేయంగా కాంగ్రెస్ నేతృత్వంలో ఇండియా కూటమి పేరుతో ప్రతిపక్షాలన్నీ ఏకమైన విషయం తెలిసిందే. బీహార్ సీఎం నితీష్ కుమార్ అధ్యక్షతన పాట్నాలో మొదట భేటీ అయ్యారు. అనంతరం బెంగళూరులో జరిగిన సమావేశంలో ఇండియా కూటమిగా నామకరణం చేశారు.

## ఏళ్లుగా సాగుతున్న 'పరంపర" సంప్రదాయానికే కట్టుబడిన రాజస్థాన్!



రాజస్థాన్ ఎన్నికల పరంగా సాగుతున్న సంప్రదాయాన్ని మార్చి చరిత్ర తిరగరాయాలనుకున్న కాంగ్రెస్ మళ్లీ అధికారాన్ని చేజిక్కించుకోలేకపోయింది. ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల కౌంటింగ్‌లో బీజేపీ అనూహ్యంగా ఆధిక్యం చూపింది. కాంగ్రెస్ నమ్ముకున్న గ్యారంటీ హామీ గేమ్ కంటే బీజేపీ స్ట్రాటజీనే గెలించిందన్నట్లుగా ఓట్ల ఆధిక్యం చూపిస్తోంది. రాజస్థాన్ కాంగ్రెస్ సాగించిన పాలనపై విమర్శలు కురిపిస్తూ అవి ప్రజల్లోకి వెళ్లే దిశగా చేసిన ప్రచార స్ట్రాటజీ ఫలించింది. దీంతో బీజేపీ కార్యాలయాల్లో 'మోదీ'..'మోదీ' అంటూ నినాదాలు మిన్నంటాయి. ఈ ఎన్నికల్లో మహిళల అంశమే కీలకపాత్ర పోషించదని అన్నారు ముఖ్యమంత్రి అభ్యర్థి దియా కుమారి అన్నారు. బీజేపీ రాజస్థాన్ ఎన్నికల ప్రచారంలో మహిళలకే పెద్ద పీఠం వేస్తూ.. లడో ప్రోత్సాహన్ యోజన కింద ఆడపిల్ల పుట్టినప్పుడు రూ. 2 లక్షల పొదుపు బాండ్, లక్షపతి దీదీ పథకం కింద దాదాపు ఆరు లక్షల మంది గ్రామీణ మహిళలకు నైపుణ్య శిక్షణ, 12వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన ప్రతిభావంతులైన బాలికలకు స్కూటర్లు, కేజీ నుంచి ఉచిత విద్య కల్పిస్తామని కూడా బీజేపీ వాగ్దానం చేసిన సంగతి తెలిసిందే.

**ముఖ్యమంత్రి ఎవరంటే..?**

ఇక బీజేపీ నుంచి ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరనే ప్రశ్నకు అధిష్టానం నిర్ణయానికే వదిలేశామని చెప్పారు. కాగా, రాజస్తాన్‌లో మూడు దశాబ్దాలుగా ఒకసారి కాంగ్రెస్ మరోసారి బీజేపీ అంటూనే సాగినప్పటికీ 2018లో ఏ పార్టీకి మెజారిటీ రాకుండా ఆశ్చర్యపరిచింది. దాదాపు 200 మంది సభ్యులుండే సభలో 101 మందికి ఒక్కటి తక్కువ ఉన్న కాంగ్రెస్, మాయావతి బహుజన్ సమాజ్ పార్టీ మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

## క్రూడ్‌ఆయిల్‌తో ఇవి తయారీ..



అంతర్జాతీయ అనిశ్చిత పరిస్థితుల వల్ల క్రూడ్ ఆయిల్ ధర పెరుగుతోంది. కొన్నిసార్లు స్వల్పంగా తగ్గినా మరికొన్ని పరిస్థితుల వల్ల తిరిగి ధరలు పెంచుతున్నారు. దేశంలో వినియోగించే క్రూడ్‌లో అధికభాగం విదేశాల నుంచి దిగుమతి చేసుకునేదే. అయితే దేశీయంగా ఈ కింది రాష్ట్రాల్లో అధికంగా క్రూడ్‌ఆయిల్ ఉత్పత్తి అవుతోంది.

రాజస్థాన్-7667 మిలియన్ మెట్రిక్ టన్నులు (ఎంఎంటీ)

గుజరాత్-4626 ఎంఎంటీ

అసోం-4309 ఎంఎంటీ

తమిళనాడు-395 ఎంఎంటీ

ఆంధ్రప్రదేశ్-296 ఎంఎంటీ

అరుణాచల్‌ప్రదేశ్-43 మిలియన్ మెట్రిక్ టన్నులు క్రూడ్ ఆయిల్ ఉత్పత్తి అవుతోంది. మొత్తం ఆన్‌షోర్(భూ అంతరాల్లో నుంచి వెలికితీసే ఆయిల్) ఉత్పత్తిలో 17336 ఎంఎంటీ, పబ్లిక్ సెక్టార్ యూనిట్లతో ప్రైవేట్ కంపెనీలు జాయింట్ వెంచర్‌గా ఏర్పాటై 9367 ఎంఎంటీ క్రూడ్ ఆయిల్‌ను వెలికి తీస్తున్నాయి. పూర్తి ప్రైవేట్ కంపెనీలు 7969 ఎంఎంటీల క్రూడ్ ఆయిల్‌ను బయటికి తీస్తున్నాయి. పబ్లిక్ సెక్టార్ యూనిట్‌లతో జాయింట్ వెంచర్ ద్వారా ఆఫ్‌షోర్(సముద్రం అడుగు నుంచి వెలికితేసే ఆయిల్) ప్రొడక్షన్‌లో భాగంగా 14,969 ఎంఎంటీలు, ప్రైవేట్ జాయింట్ వెంచర్ ద్వారా 1,899 ఎంఎంటీ క్రూడ్ ఆయిల్ వెలికితీస్తున్నారు. అయితే క్రూడ్‌ఆయిల్ ఎన్నో రంగాల్లోని ఉత్పత్తులకు ముడిసరుకుగా ఉపయోగపడుతోంది. ఆయా రంగాల్లో క్రూడ్ ఆయిల్ వినియోగించి తయారుచేస్తున్న ఉత్పత్తులు ఈ కింది విధంగా ఉన్నాయి.

## సంపాదకీయం

# దక్షిణాదిలో బీజేపీ వ్యూహమేమిటి?

ఢిల్లీ మద్యం స్కామ్‌లో ఉన్న వారినెవరినీ వదలబోమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ రెండు రోజుల క్రితం తెలంగాణలో జరిగిన ఎన్నికల సభల్లో ప్రకటించారు. లిక్కర్ స్కాంలో ఫోన్లు మార్చి డబ్బు తీసుకున్న బీఆర్ఎస్ నేతలు కూడా జైలుకు వెళ్లే సమయం తప్పకుండా వస్తుందని హెచ్చరించారు. 'ఇది మోదీ గ్యారెంటీ, ఈ గ్యారెంటీకి తిరుగుండదు' అని కూడా ఆయన స్పష్టం చేశారు. ఈ దేశంలో ఎవరైనా నేరం చేస్తే శిక్ష పడేలా చేసే హక్కు న్యాయస్థానాలకే కాని ప్రభుత్వాలకు ఉండదు. ఢిల్లీ మద్యం స్కామ్ ఇప్పటికే సుప్రీంకోర్టు విచారణలో ఉన్నది. మనీలాండరింగ్ చట్టాన్ని నిర్విచక్షణగా అమలు చేయడం పట్ల సుప్రీంకోర్టు ఇప్పటికే అనేక అభ్యంతరాలను వ్యక్తం చేసింది. అయినప్పటికీ ప్రధానమంత్రి స్వయంగా తాను రాజకీయ ప్రత్యర్థులను శిక్షిస్తానని బహిరంగ సభల్లో ప్రకటించడం ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన క్రిందకు ఎందుకు రాదో ఎవరూ ప్రశ్నించకపోవడం ఆశ్చర్యకరం.


గడచిన కొద్ది రోజులుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణలో ఉధృత ప్రచారం చేస్తూ కాంగ్రెస్‌ను విమర్శించడం తగ్గించి కేసీఆర్‌పై బాణాలు సంధించారు. వర్గీకరణకు మద్దతు నివ్వడం ద్వారా, జనసేనతో పొత్తు ఏర్పర్చుకోవడం ద్వారా మోదీ తెలంగాణలో కొత్త వ్యూహానికి తెరతీశారనడంలో సందేహం లేదు. అవినీతిపరులను జైలుకు పంపిస్తామని ప్రకటించిన మోదీ ప్రాజెక్టుల్లో అవినీతి, నిరుద్యోగం, ధరణి పేరిట అక్రమాలు, ఫామ్ హౌజ్‌లో విశ్రమించడం, మూఢనమ్మకాలు వంటి అనేక అంశాలను ప్రస్తావించారు. ఇప్పటి వరకూ బీజేపీ నేతలెవరూ ఇలాంటి విమర్శలు చేసినప్పటికీ ప్రజలు పెద్దగా పట్టించుకోలేదు. కాని నరేంద్రమోదీ ఉన్నట్లుండి బహిరంగ సభల ద్వారానూ, రోడ్ షోల ద్వారానూ మళ్లీ బీజేపీకి ఒక ఊపు తెచ్చే ప్రయత్నం చేశారు. మోదీ తన వ్యూహాన్ని ఎందుకు మార్చారు? బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటేనన్న ప్రచారాన్ని తిప్పిగొట్టడమే ఆయన ఉద్దేశమా? చివరి రోజుల్లో మోదీ రంగంలోకి దిగడం వల్ల బీజేపీకి ప్రయోజనం ఏమైనా ఉంటుందా? లేక కొన్ని నియోజకవర్గాల్లో బీజేపీ ఓటు శాతం పెరుగుతుందా? దీనివల్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల్లో దేనికి, ఎంత మేరకు నష్టం జరుగుతుంది? లోక్‌సభ ఎన్నికలకోసం మోదీ ఈ అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని ఒక ప్రయోగంగా ఉపయోగించుకుంటున్నారా అన్నది చర్చనీయాంశమవుతోంది. 2014లో లోక్‌సభ ఎన్నికల ప్రచారం తార స్థాయికి చేరుకున్న దశలో నరేంద్రమోదీ ఈ దేశాన్ని కాంగ్రెస్ నుంచి విముక్తం చేయాలని పిలుపు ఇచ్చారు. కాని 9 సంవత్సరాల పాలన తర్వాత కూడా ఆయన దేశాన్ని కాంగ్రెస్ నుంచి విముక్తం చేయలేకపోయారు. కర్ణాటకలో బీజేపీ ఘోరపరాజయం చెందిన తర్వాత దక్షిణాది రాష్ట్రాలే బీజేపీ నుంచి తమను విముక్తం చేసుకున్నాయన్న అభిప్రాయం బలపడింది. కర్ణాటకతో పాటు హిమాచల్‌లో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. ఇప్పుడు మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో కాంగ్రెస్‌ను ఎదుర్కోవడం కోసం ఆయన చెమటోడుస్తున్నారు. తెలంగాణలో కూడా కాంగ్రెస్ మాదిరి ఉధృతి కనపరచడం బీజేపీ చేతకావడం లేదు. మరి ఇప్పుడు ఆయనేమి చేస్తారు? తెలంగాణలో మూడోసారి జరుగుతున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అగ్ని పరీక్షను ఎదుర్కొంటోంది. ఆంధ్రప్రదేశ్‌లోని రెండు ప్రాంతీయ పార్టీల్లో అధికారంలో ఉన్న వైసీపీ రెండోసారి ఎన్నికల్లోనే సంకట పరిస్థితిలో పడింది. తెలుగుదేశంతో రాజకీయంగా పోరాడే బదులు ఎన్నికల సమయంలో కేసులు మోపడమే వైసీపీ అత్మరక్షణలో పడిందనడానికి నిదర్శనం. తమిళనాడులోని రెండు ప్రాంతీయ పార్టీలూ బీజేపీకి దూరంగా మారాయి. కర్ణాటకలో అంతరించిపోయే స్థితిలో జనతాదళ్ (ఎస్) బీజేపీతో చేతులు కలిపేందుకు సిద్ధమవుతోంది. ఈ పరిస్థితుల్లో లోక్‌సభ ఎన్నికల నాటికి దక్షిణాదిలో బీజేపీ వ్యూహం ఏ విధంగా ఉంటుంది? తెలంగాణలో మోదీ ఉధృత ప్రచారం చేస్తున్న తీరు ఏమైనా సంకేతాలు పంపిస్తున్నాయా? కాంగ్రెస్ పార్టీ కంటే మోదీ ప్రాంతీయ పార్టీలను అణిచివేయడంపైనే అధికదృష్టి సారిస్తున్నారేమోనని ఒకరకంగా అనిపిస్తోంది. ఈడీ, సీబీఐలను ప్రయోగించి మహారాష్ట్రలో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, శివసేనలను బీజేపీ చీల్చగలిగింది. పంజాబ్‌లో అకాలీదళ్‌ను దెబ్బతీసింది. బిహార్‌లో లోక్ జనశక్తిని ముక్కలు చేసింది. నితీశ్ కుమార్‌కు పొమ్మనకుండా పొగపెట్టి పంపించింది. ఉత్తరప్రదేశ్‌లో మాయావతి నేతృత్వంలోని బీఎస్పీని బీజేపీ నిర్వీర్యం చేసింది. సమాజ్‌వాది పార్టీని అస్తిత్వం కోసం పోరాడే పరిస్థితిని కల్పించింది. ఒడిషాలో నవీన్ పట్నాయక్ తర్వాత బీజేడీ భవిష్యత్ ఏమిటన్నది ప్రశ్నార్థకమైంది. దేశంలో అనేక చిన్నా చితక, ఉప ప్రాంతీయ పార్టీలు మోదీ భయంతో బీజేపీతో చేతులు కలపక తప్పడం లేదు. ఈ నేపథ్యంలో 2024 ఎన్నికల తర్వాత ఎన్ని ప్రాంతీయ పార్టీలు ఉంటాయో, ఎన్ని మిగిలిపోతాయో చెప్పలేని పరిస్థితి నెలకొంది. ఢిల్లీలో అధికారాన్ని చేజిక్కించుకోవడం కోసం ఆమ్ ఆద్మీ పార్టీని, ఆ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను తుదముట్టించడం కోసం బీజేపీ చేయని ప్రయత్నమంటూ లేదు. నిజానికి అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీలో కాంగ్రెస్‌ను దెబ్బతీయడంలో బీజేపీకి సహాయపడ్డారు. పంజాబ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించగలిగారు. గుజరాత్, గోవాలో కాంగ్రెస్ ఓట్లను చీల్చారు, తన సంక్షేమ ఎజెండాయే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్‌తో సహా ఇతర పార్టీలు అనుకరించేలా చేయగలిగారు. కాంగ్రెస్ బలహీనపడుతున్న కొద్దీ ఆప్ బలపడింది. అయినప్పటికీ ఇవాళ మోదీ సకల ఆయుధాలు తనపై ప్రయోగించడంతో ఆయన తన రాజకీయ అస్తిత్వం కోసం పోరాడుతున్నారు. ఆప్ జీవన్మరణ సమస్యలో ఉంటే, మరో వైపు కాంగ్రెస్ మళ్లీ పుంజుకునే క్రమం ప్రారంభమైంది. ప్రాంతీయ పార్టీలు బలహీనపడితే ఇవాళ వాటి స్థానంలో బలపడేందుకు కాంగ్రెస్‌కే ఎక్కువ ఆస్కారం ఉన్నది. ఎందుకంటే కాంగ్రెస్ ఓటు బ్యాంకునే ప్రాంతీయ పార్టీలు అధికంగా కొల్లగొట్టాయి. బీజేపీ క్రియాశీలకంగా మారడానికి ముందే ప్రజలు కాంగ్రెస్ పట్ల వ్యతిరేకతతో ప్రాంతీయ పార్టీలను ఆదరించారు. ఇవాళ దేశంలో ఉన్న అనేక ప్రాంతీయ పార్టీల పుట్టుకకు కాంగ్రెస్ అనుసరించిన విధానాలే కారణం. ఇప్పుడు మోదీ కూడా ప్రాంతీయ పార్టీలను బలహీనపరిస్తే చివరకు ప్రధాన పోటీ మళ్లీ బీజేపీ, కాంగ్రెస్‌లకే పరిమితం కావడం ఖాయం. కాంగ్రెస్ విముక్త భారత్ లక్ష్యం సాధించడం కష్టమని గ్రహించినందువల్లే మోదీ ప్రాంతీయ పార్టీలను లక్ష్యంగా పెట్టుకున్నారా? అన్న అనుమానాలకు ఆస్కారం లేకపోలేదు. ఏమైనా అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ మధ్య ప్రాంతీయ పార్టీలు నలిగిపోయే పరిస్థితి పలు రాష్ట్రాల్లో కనిపిస్తోంది. కాంగ్రెస్, బీజేపీ రెండూ దేశానికి చేసింది ఏమీ లేదని, ప్రజల బాధలను ప్రాంతీయ పార్టీలే సరిగా అర్థం చేసుకోగలవని ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు కొద్ది రోజుల క్రితం ఖమ్మంలో మాట్లాడుతూ అన్నారు. మనం ఈ జాతీయ పార్టీల బానిసలుగా మారాలా అని ప్రశ్నించిన కేసీఆర్ ప్రాంతీయ పార్టీల యుగం దేశంలో రానున్నదని, ప్రాంతీయ పార్టీలే దేశంలో అధికారంలోకి రాగలవని ప్రకటించారు. కాని ఆయనే టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్‌గా మార్చి దేశమంతా విస్తరిస్తామని ప్రకటించిన విషయం అందరికీ తెలుసు. అయినప్పటికీ దేశంలో ప్రాంతీయ పార్టీలే అస్తిత్వ సమస్యలో ఉన్నప్పుడు అవి ఏ విధంగా అధికారంలోకి రాగలవు? కాంగ్రెస్ అత్యంత బలహీనపడిన పరిస్థితుల్లో కూడా ప్రాంతీయ పార్టీల మొత్తం సంఖ్యాబలం లోక్‌సభలో 180 దాటలేదు. ఇప్పుడు కాంగ్రెస్ పుంజుకుంటున్న పరిస్థితుల్లో ప్రాంతీయ పార్టీల సంఖ్యాబలం మరింత తగ్గిపోవడం ఖాయం. ఈ క్రమంలో ప్రాంతీయ పార్టీల గమ్యం, గమనం ఏమిటి? ఎవరు కాదన్నా, ఈ దేశంలో ప్రాంతీయ పార్టీలే ప్రాంతీయ ఆకాంక్షలకు ప్రతిబింబాలు, ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకలు. ఢిల్లీ ఆధిపత్య ధోరణిపై పోరాడి ప్రాంతీయ అస్తిత్వాన్ని ప్రదర్శించాయి. మోదీ హయాంలో ఈ ప్రాంతీయ పార్టీల అస్తిత్వానికి, రాష్ట్రాల సమాఖ్య స్ఫూర్తికి ఎంతో విఘాతం కలిగింది. రాష్ట్రాలతో సంప్రదించకుండా అనేక చట్టాలు చేసి రాష్ట్రాల అధికారాలను అతిక్రమించారు. అయితే ఏ ప్రాంతీయ ఆకాంక్షలకోసం ప్రాంతీయ పార్టీలు ఏర్పడ్డాయో అవి ఆ ఆకాంక్షలను విస్మరించి అధికారాన్ని కొద్ది మంది వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతం అయ్యేలా చూశాయి. అరాచక పాలనతో పాటు, విపరీత అవినీతికి పాల్పడ్డాయి. రాష్ట్రీయ జనతాదళ్ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ అనుభవాన్ని అవి విస్మరించాయి.

# త్యాగధనుడు ఖుదీరాం

భారత స్వాతంత్ర్య పోరాటం ఒకనాటిది, ఒక ఏటిది, ఒక దశాబ్దపుది, శతాబ్దపుది కాదు. అంతకన్నా ఎక్కువ సమయం కొనసాగిన నేపథ్యం ఉంది. అనేక సాయుధ పోరాటాలు, అహింసా యుత పద్ధతిలో జరిగిన ఉద్య మాలు భారత స్వాతంత్ర్యో ద్యమంలో భాగాలు.

స్వాతంత్ర్య సమర యోధులు ఉద్యమాలు అనగానే 1857 విప్లవం మరిచిపోని మంగల్ పాండే, తాత్యా తోపే, బ్రిటిష్ సైన్యానికి వ్యతిరేకంగా పోరాడిన నిర్భయమైన రాణి లక్ష్మీబాయి, కిట్టూరుకు చెందిన రాణి చెన్నమ్మ, రాణి గైడిన్లు, చంద్ర శేఖర్ ఆజాద్, రామ్ ప్రసాద్ బిస్మిల్, భగత్ సింగ్, సుఖ్దేవ్, రాజ్‌గురు, గురు రామ్ సింగ్, పాల్ రామసామి, రాజేంద్ర ప్రసాద్, పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్, బాబా సాహెబ్ అంబేద్కర్, సుభాష్ చంద్రబోస్, మౌలానా ఆజాద్, ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్, వీర్ సావర్కర్ వంటి లెక్కలేనన్ని మంది నాయకులు, గొప్ప వ్యక్తిత్వా లన్నీ స్వాతంత్ర్య ఉద్యమానికి మార్గ దర్శకులు. అలా దేశమాత దాస్య విముక్తి గావించడం కోసం ఎందరో వీరాధివీరులు, మహా నీయులు తమ ప్రాణాలొడ్డి జీవితాలను అర్పించారు. అందులో చక్రవర్తులు, సాయుధ వీరులు, యువకులు... ఎందరో దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలనే త్యాగం చేశారు.

భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో రక్తం మరిగే అంశాలు, రోమాలు నిక్క పొడుచు కునే సంఘటనలు ఎన్నో ఉన్నాయి. స్వేచ్ఛా భారతా వని కోసం అశువులు బాసిన ఎంతో మంది త్యాగధనుల చరిత్ర ఇప్పటి తరాల యువతకు ఎంతో ఉద్వేగ భరితంగా, మరెంతో ఉద్విగ్నంగా పరిణ మిస్తుంటుంది. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ పోరాట పటిమను, తెగువను, త్యాగాన్ని చూపించారు. ఎందరో తమ ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించారు. ఈ అసంఖ్యాక స్వాతంత్ర్యోద్యమాల కాలంలో ఎందరో అమరవీరులు ఉన్నారు. ఇందులో చరిత్ర చాలామందిని గ్రంథస్థం చేయలేక పోయింది. చేసినా కొందరిని చరిత్ర మరుగున పడేసింది. అలా చరిత్ర పొరల మాటున ఉన్న వారిలో యువ కిషోరం ఖుదీరాం ముఖ్యుడు. 18ఏళ్ల నూనూగు మీసాల యువ ఖుదీరాం బోస్ దేశం గర్వించదగ్గ త్యాగాన్ని మరిచినా, యాదృచ్ఛి కంగా విస్మరించినా, దేశ స్వాతంత్ర్య చరిత్ర పరిపూర్ణం కానట్టే. ఖుదీరాం బోస్ భారతీయ స్వాతంత్ర్య సమర వీరులలో మొదటి తరానికి చెందిన అతిపిన్న వయస్కుడు. భారత దేశ వాసులను వేధించిన బ్రిటిష్ అధికారిపై బాంబు వేసిన మొదటి సాహస వీరుడు ఖుదీరాం. ఆ కారణంగా అతనిని ఉరితీసే నాటికి అతని వయసు కేవలం 18 సంవత్సరాల 7 నెలల 11 రోజులు మాత్రమే. ఖుదీరాం పశ్చిమ బెంగాల్, మిడ్నాపూర్ జిల్లా హబిబ్‌పూర్‌లో 1889



డిసెంబర్ 3న జన్మించాడు. చిన్ననాటి నుంచి స్వాతంత్ర్య కాంక్షతో రగిలి పోయేవాడు. మొదట్లో అత్రా అనే విప్లవ సంస్థలో చేరాడు. తన నాయకత్వ లక్ష ణాలు, సాహసో పేతమైన స్ఫూర్తితో ఆ సంస్థలో అందరి దృష్టినీ ఆకర్షించాడు. ఆయన టీచర్ సత్యేంద్రనాథ్ బోస్, భగవద్గీతలను స్ఫూర్తిగా తీసుకు న్నాడు. 1905లో బెంగాల్ విభజన అతడిలో బ్రిటిష్ ప్రభుత్వంపై మరింత కసి రేపింది. 16 ఏళ్ల వయసులోనే ప్రభుత్వ కార్యాల యాలు, పోలీస్ స్టేషన్‌లను బాంబులతో పేల్చి వేశాడు.

1907 ఆగస్టు 26న ఒక కేసు విచారణ సందర్భంగా ఎంతోమంది యువకులు కోర్టు ముందర ఆసక్తిగా గుమికూడి ఉన్నారు. పరిస్థితి శాంతి యుతంగా ఉన్నప్పటికీ ఉన్నట్లుండి పోలీసులు లాఠీలను ప్రయోగించారు. ఈ వ్యవహారాన్ని అక్కడే ఉండి చూస్తున్న సుశీల్ కుమార్ సేన్ అనే 15 ఏళ్ళ యువకుడు భరించలేక ఆవేశంతో ఒక ఇంగ్లీష్ అధికారి ముక్కుమీద ఒక్కగుద్దు గుద్దాడు. వెంటనే పోలీసులు ఆ యువకుడిని అరెస్ట్ చేసి కోర్టుకు తీసుకెళ్లారు. ఈ కేసు విచారణ చేసిన జడ్జి కింగ్స్ ఫోర్డ్ అనే అధికారి చిన్నవాడన్న దయ లేకుండా సుశీల్ కుమార్ కు15 కొరడా దెబ్బలను శిక్ష విధించాడు. సాహస వంతుడైన ఆ యువకుడు ప్రతి కొరడా దెబ్బకు వందేమాతరం అని నినదించాడు. ఆ సంఘటన తరువాత స్వతంత్ర వీరులంతా కింగ్స్ ఫోర్డ్ కు గుణపాఠం చెప్పాలని నిర్ణయించు కున్నారు. మానవ రూపంలో ఉన్న మృగమైన ఫోర్డ్ లాంటి వారు ఉన్నంత వరకు దేశభక్త వీరులకు కష్టాలేనని భావించి అతనిని చంపడానికి నిశ్చయించు కున్నారు. 1908 ఏప్రిల్ మొదటి వారంలో జుగాంతర్ అనే విప్లవ సంస్థకి చెందిన విప్లవ వీరులు కొందరు కలకత్తాలో ఒక ఇంటిలో రహస్యంగా సమావేశమై కింగ్స్ ఫోర్ట్ ను అంతం చెయ్యడానికి ఒక ప్రణాళిక రూపొందించి, అమలు చేయ సంకల్పించారు. ఆ సమావేశంలో అరవింద ఘోష్ కూడా ఉన్నారు. ఖుదీరాం బోసునూ, ప్రఫుల్ల చాకి అనే మరో నవ యువకుడినీ ఈ పనికై నియమించారు. 1908 ఏప్రిల్ 30 రాత్రివేళ వీరిద్దరూ ముజఫర్ పూర్ లోని యురోపియన్ క్లబ్ కు ఒక బాంబు, రివాల్వర్ తీసుకొని వెళ్లారు. కింగ్స్ ఫోర్డ్ వాహనం క్లబ్ బయటకు రాగానే దానిపైకి బాంబును విసిరేసి ఇద్దరు పరిగెత్తి వెళ్లి పోయారు.

అయితే ఖుదీరాం, ప్రఫుల్లచాకిలు గమనించని విషయం... ఆ వాహనంలో కింగ్స్ ఫోర్డ్ లేక పోవడం.. అతని భార్య, కుమార్తెలు మాత్రమే ఉండడం. వారు బలి కావడం. ఒక రైల్వే స్టేషన్‌లో టీ తాగుతుండగా ఖుదీరాం బోస్‌ను పోలీసులు పట్టుకో గలిగారు. ఖుదీరాంను నిర్బంధించి రెండు నెలల పాటు విచారణ చేశారు. ముజఫర్ పూర్ బాంబు కేసులో ఫోర్డ్ భార్య, కుమార్తెల మరణానికి కారకుడైన ఖుదీరాంకు మరణశిక్ష విధించారు. 1908 ఆగష్టు 11న ఈ శిక్ష అమలు పరచ బడింది. పెదవులపై చిరునవ్వు చెదరకుండా ఖుదీరాం మృత్యువును ఆహ్వా నించాడు. దేశం కోసం బలిదానం చేశాడు. బోస్ పట్టుబడిన రైల్వే స్టేషన్‌కు ఖుదీరాం బోస్ పూసా అని ఈ మధ్యే పేరు పెట్టారు. మాతృ భూమికోసం త్యాగం చెయ్యటం అందరికీ దొరికే అదృష్టం కాదు... అది నాకు లభించింది. అందుకు నేనెంతో గర్వ పడుతు న్నాను. అయితే నేను అనుకున్నది సాధించలేదు. క్రూరుడైన కింగ్స్ ఫోర్డ్ ను శిక్షించలేక పోయాను. అదే నా బాధ... అంటూ 1908 ఆగష్టు 19 ఉదయం ఒక చేతిలో భగవ ద్గీత పట్టుకుని, ఉరికంబం దగ్గరికి వెళుతూ, ఉరితాడు బిగించమని, తలారి ఉరితాడు బిగిస్తుండగా 'వందేమాతరం' అని తుదిశ్వాస విడిచి అమరుడైన దేశ భక్తుడు ఖుదీరాం.

# ఖతర్ వెనుకే భారత్!

విశ్వవ్యాప్తంగా క్రీడాభిమానులను ఉర్రూతలూగించే ఒలింపిక్ క్రీడాపోటీలు జరిగిన ప్రతిసారీ ప్రపంచవ్యాప్తంగా మన స్థానం గురించి ఆత్మ విమర్శ చేసుకోవడం, మరో నాలుగేళ్ళ వరకు మరిచిపోవడం భారతీయులకు అలవాటుగా మారింది. 121 సంవత్సరాల ఒలింపిక్స్ చరిత్రలో భారతదేశం ఇప్పటి వరకు కేవలం పది స్వర్ణ పతకాలు సాధించగా అందులో 8 కేవలం హాకీ ఆటలో మాత్రమే అని గమనించాలి. ప్రపంచ అగ్రగామి ఆర్థికవ్యవస్థలలో ఒకటిగా వర్ధిల్లుతున్నా క్రీడారంగంలో మాత్రం అనేక పేదదేశాల కంటే కూడా భారత్ వెనుకబడి ఉందనేది ఒక చేదునిజం. దేశ జనాభాలో యువజనులే అత్యధికంగా ఉన్నప్పటికీ భారత్ ఒలింపిక్ పతకాలు అందుకోవడంలో మాత్రం చిన్నపాటి దేశాలతో సైతం పోటీపడలేకపోవడం విస్మయం కలిగిస్తోంది. ఒలింపిక్స్‌లో తొలిసారిగా ఏడు పతకాలు సాధించడంతో మురిసిపోతున్న మనం, వాటిని అందుకున్న ఏడుగురు విజేతలకు నిపుణులయిన విదేశీ కోచ్‌లు శిక్షణ ఇచ్చారనే విషయాన్ని మరిచిపోతున్నాం. స్వర్ణ పతకం సాధించిన నీరజ్‌చోప్రాకు జర్మన్ కోచ్ శిక్షణ ఇవ్వగా రజతం సాధించిన మన తెలుగు బిడ్డ పి.వి. సింధూకు దక్షిణ కొరియా కోచ్ మార్గదర్శకుడు. క్రీడారంగంలో నిపుణులయిన విదేశీయులతో శిక్షణ ఇప్పించే అనవాయితీ ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో ఉంది. చిన్నపాటి గల్ఫ్ దేశాలు అనేకం ప్రపంచ ఫుట్‌బాల్ పోటీలలో తమకంటూ ఒక ప్రత్యేకస్థానం పొందాయంటే అందుకు కారణం నిష్ణాతులైన క్రీడాదిగ్గజాలను తమ యువ క్రీడాకారులకు కోచ్‌లుగా నియమించడమే. క్రీడారంగంలో పురోగతికి పతకాల సాధనే గీటురాయిగా పరిగణిస్తే అమెరికాయే ప్రపంచ అగ్రగామి. టోక్యో ఒలింపిక్స్‌లో ఈ అగ్రరాజ్యం 39 స్వర్ణాలు, 41 రజతాలు, 33 కాంస్యాలు సహా మొత్తం 113 పతకాలు సొంతం చేసుకుంది. 38 పసిడిపతకాలు, 32 రజతాలు, 18 కాంస్యాలతో మొత్తం 88 పతకాలు సాధించుకున్న చైనా రెండోస్థానంలో నిలిచింది. అతిథేయి జపాన్ 27 స్వర్ణాలతో మూడోస్థానంలో నిలవగా, అ తర్వాత వరుసగా బ్రిటన్ (22 స్వర్ణాలు), రష్యా (20 స్వర్ణాలు) టాప్%--%-5లో నిలిచాయి. ప్రకాశం జిల్లా జనాభా కన్నా తక్కువ జనాభా ఉన్న గల్ఫ్‌దేశం ఖతర్ ఒలింపిక్ పతకాల సాధనలో 41వ స్థానంలో ఉంది. ఈ చిన్న దేశం రెండు స్వర్ణపతకాలు, ఒక రజతం సాధించింది. పతకాల పట్టికలో భారత్ 48వ స్థానంలో ఉంది. అంటే ఖతర్ తర్వాతే మన స్థానం! ధనిక గల్ఫ్‌దేశాలను పక్కన పెడితే, భారత్ కంటే ఆర్థికంగా వెనుకబడిన అనేక ఇతరదేశాలు క్రీడలలో మన కంటే చాలా ముందున్నాయి. అవి ప్రణాళికబద్ధంగా



క్రీడారంగాన్ని ప్రోత్సహిస్తూ క్రీడాకారులను తీర్చిదిద్దుతుం డగా మన దగ్గరేమో క్రీడామైదానాలు మాయమై అపార్ట్మెంట్లు వెలుస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో మనం ఒలింపిక్స్‌లో పతకాలు ఆశించడమే తప్పు. ధన సంపాదనలోనే కాకుండా గల్ఫ్ దేశాలు అంతర్జాతీయ క్రీడావేదికలపై తమ ప్రాతినిధ్యంతో పాటు విజయకేతనం ఎగురవేయాలని ఆశిస్తున్నాయి. మన దేశంలో క్రికెట్‌పై ఉన్న మోజు అరబ్బు దేశాలలో ఫుట్‌బాల్‌పై ఉంటుంది. అయినప్పటికీ ఇతర క్రీడలపై కూడా ప్రత్యేక ఆసక్తి కనబరుస్తూ వాటిలో సైతం అంతర్జాతీయంగా ఆరితేరడా నికి తమ వంతు కృషి చేస్తున్నాయి. బీచ్ వాలీబాల్ అంటే తెలియని ఖతర్ ఆ ఆటలో కాంస్యపతకం సాధించింది. ఇతర దేశాల యువక్రీడాకారులను తమ దేశానికి ఆహ్వానించి, వారిని ప్రోత్సహించి తమ పక్షాన ఆడించే సంప్రదాయం ఖతర్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, బహ్రెయిన్ తదితర గల్ఫ్ దేశాలలో ఉంది. అలా ఆ దేశాలు తమ ప్రజానీకానికి ప్రీతిపాత్రమైన ఫుట్‌బాల్‌తో పాటు ఇతర క్రీడలను ఆదరించి ప్రోత్సహించాయి. ఇటువంటి అనవాయితీ మన దేశానికి లేదు. వివిధ గల్ఫేశాలు అంతర్జాతీయంగా పేరొందిన క్రీడాకారులను ఆహ్వానించి శిక్షణ అకాడెమీలను ఏర్పాటు చేయిస్తున్నాయి, హైదరాబాద్‌కు చెందిన సానియా మీర్జా దుబాయిలో ఒక అకాడెమీని నెలకొల్పారు. దుబాయి, దోహా నగరాలలో భారతీయ క్రీడా దిగ్గజాలు పలువురు ఆయా ప్రభుత్వాల ప్రోత్సాహంతో శిక్షణాలయాలను నెలకొల్పారు. పేద అరబ్, ఆఫ్రికా దేశాలకు చెందిన ప్రతిభావంతులైన యువ క్రీడాకారులను గుర్తించి వారిని తమ తమ దేశాలకు ఆహ్వానించి సకల సౌకర్యాలు కల్పించి, చివరకు తమ పౌరసత్వం కూడ ఇస్తున్నాయి. వారి ప్రతిభాపాటవాల ఆలంబనతో క్రీడారంగంలో గల్ఫ్ దేశాలు కీర్తిప్రతిష్ఠలు సముపార్జిస్తున్నాయి. భారత్‌లో మాత్రం అసలు సిసలైన భారతీయులే ప్రతి క్రీడలోనూ ఉన్నారు. వారికి కావాల్సింది కేవలం ప్రోత్సాహం, ఆదరణ. అయితే ఇవే వారికి అందడం లేదనేది క్రీడాభిమానుల ఆవేదన. గతంలో ఒలింపిక్స్‌లో భారతదేశానికి పతకాలు సాధించిన అనేకమంది యువక్రీడాకారులు ప్రస్తుతం కటిక దారిద్ర్యం కారణంగా పొట్టకూటి కోసం కూలీనాలీ చేసుకుంటున్నారు. వారి విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోంది. సమాజం నిరాదరణ ప్రదర్శిస్తోంది. ఇది గర్హనీయం కాదా?

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038